

## సింహాద్రి రెండో యూనిట్‌లో ఉత్పత్తికి అంతరాయం

పరవాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లోని 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌లో ఉత్పత్తికి శనివారం అంతరాయం ఏర్పడింది. ఇదే యూనిట్‌కు సంబంధించిన బాయిలర్ ట్యూబ్‌లకు రంధ్రాలు ఏర్పడంతో ఉత్పత్తి అర్ధాంతరంగా నిలిచిపోయింది. అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు ప్రారంభించారు. కాగా మిగతా ఒకటి, మూడు, నాల్గవ యూనిట్‌ల్లో ఉత్పత్తి పూర్తిస్థాయిలో జరుగుతున్నదని అధికారులు తెలిపారు.

# యథేచ్ఛగా ఉల్లంఘనలు

## అనుమతుల్లేకుండా చేపలు, రొయ్యల చెరువుల నిర్వహణ

- జిల్లాలో అనేకం
- చెరువుల నుంచి వదిలే వ్యర్థాలతో పంట పొలాలు నాశనం
- రోడ్ల పక్కన వ్యర్థాలను పారబోస్తుండడంతో దుర్వాసన
- పరిసర గ్రామాల ప్రజలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



ఎస్.రాయవరం మండలం చినవుప్పలం గ్రామంలో రొయ్యల చెరువులు



దేవరాపల్లి మండలంలో రోడ్డు పక్కన పారబోసిన చెరువుల్లోని వ్యర్థాలు

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

**జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రొయ్యలు, చేపల చెరువులు చాలా ఉన్నాయి. ఇతర జిల్లాలకు చెందిన కొందరు బడా వ్యాపారులు దర్జాగా వాటిని నిర్వహిస్తుండడంతో పాటు వ్యర్థాలను రోడ్ల పక్కన వేస్తుండడంతో దుర్వాసనతో పరిసర గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల నుంచి వదులుతున్న వ్యర్థాలతో సమీపంలోని పంట పొలాలు నాశనమవుతున్నాయి. వీటిపై ఎన్ని ఫిర్యాదులు అందినా అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.**

జిల్లాలో తీర ప్రాంతం సుమారు 72 కిలోమీటర్ల పొడవున వుంది. రాంబిల్లి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో తీర ప్రాంత గ్రామాలకు సమీపంలో కొందరు రొయ్యల (ఆక్వా) చెరువుల సాగు చేస్తున్నారు. వాస్తవానికి రొయ్యల చెరువులు ఏర్పాటు చేసుకొని సాగు చేపట్టాలంటే చెన్నైలోని సెంట్రల్ ఆక్వా కల్చర్ ఆథారిటీ నుంచి అనుమతి పొందిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, ఎలమంచిలి మండలాల్లోని అనేక గ్రామాల్లో రొయ్యల చెరువులు తవ్వించేసి సాగు చేపడుతున్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన కొందరు వ్యాపారులు ఆ నిబంధనలేవీ పట్టించుకోవడం లేదు. జిల్లాలోని తీర ప్రాంత గ్రామాల్లో అధికారిక లెక్కల ప్రకారం కేవలం రెండు నుంచి మూడు వందల ఎకరాల్లో మాత్రమే రొయ్యల చెరువుల్లో రైతులు సాగు చేస్తున్నట్టు చెబుతుండగా, అనధికారికంగా ఏర్పాటు చేసిన రొయ్యల చెరువులు వెయ్యి ఎకరాలకు దాటి విస్తరించి ఉన్నట్టు సమాచారం.

### గ్రామాల్లో ఎక్కడికక్కడ చేపల చెరువులు

జిల్లాలో మాడుగుల, చోడవరం, నర్సీపట్నం నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో చేపల చెరువుల ను అనుమతులు లేకుండానే తవ్వేస్తున్నారు. గవరవరం, ఎం.కోడూరు, దేవరాపల్లి, చేనులపాలెం, అలమండ, గజపతినగరం, ములకలాపల్లి, కొత్తపెంట, తారువా, పెదనందిపల్లి, మారేపల్లి, కలిగొట్ల, సంజీవపురం, తిమిరామ్, మాడిపల్లి తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో ఎటువంటి అనుమతులు పొందకుండానే చేపల చెరువుల పెంపకం చేపడుతున్నారు. విశాఖ, తూర్పుగోదావరి, కాకినాడ ప్రాంతాలకు చెందిన కొందరు ఈ ప్రాంతంలో చెరువులు తవ్వించి చేపల పెంపకం చేపడుతున్నారు. చేపలకు ఆహారంగా చికెన్ సెంటర్లలో వ్యర్థాలను వేస్తుంటారు. పట్టణాల్లో వీటిని సేకరించి ప్రత్యేక వాహనాల్లో చేపల చెరువులకు తరలించి చేపల పెంపకానికి ఆహారంగా వేస్తున్నారు. దేవరాపల్లి మండలంలో చేపల చెరువుల నుంచి వ్యర్థాలను కాలువల్లోకి వదిలేస్తుండడం, రోడ్ల పక్కన పడేస్తుండడంతో వ్యర్థాలు పంట కాలువల ద్వారా పొలాల్లోకి చేరుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భూములు లీజుకు తీసుకుని..

స్థానిక రైతుల నుంచి ఇతర జిల్లాలకు చెందిన వ్యాపారులు భూములను లీజుకు తీసుకొని విచ్చలవిడిగా రొయ్యల చెరువులు తవ్వేస్తున్నారు. పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో రొయ్యల చెరువుల నుంచి వచ్చే ... మిగతా 8వ పేజీలో



# అమ్మాయి పుడితే ఆమడ దూరం!

## ఇంకా కొనసాగుతున్న లింగ వివక్ష



- ఆడపిల్ల పుట్టిందని భార్యను వదిలేసేందుకు సిద్ధమవుతున్న కొంతమంది ప్రబుద్ధులు
- ప్రసవానంతరం ఆమెను పుట్టింటి నుంచి తీసుకొచ్చేందుకు నిరాకరణ
- పెద్దల వద్ద పంచాయితీలు
- అక్కడా తెగకపోవడంతో గృహ హింస రక్షణ విభాగాన్ని ఆశ్రయిస్తున్న బాధితులు
- మానసిక, శారీరక వైకల్యంతో పుట్టినా వేధింపులు
- అంతా పురుషాహంకారం

"పెళ్లై రెండేళ్లవుతుంది. కొద్దిరోజుల కిందట పాప పుట్టింది. అమ్మాయి పుట్టిందని సంతోషపడ్డాను. ఆ సంతోషం కొన్ని గంటలు కూడా నిలవలేదు. అమ్మాయి పుట్టిందని చెప్పి అత్తింటి వాళ్లు చూసేందుకు కూడా రాలేదు. భర్త వచ్చి చూసి వెళ్లిపోయాడు. ఆ తరువాత నాలుగు నెలలు రాలేదు. పుట్టింటి నుంచి నన్ను తీసుకువెళ్లలేదు. తీరా ఇప్పుడు చూస్తే వదిలేస్తా అంటున్నారు. ఏం చేయాలో తెలియడం లేదు'

- ఇదీ గృహ హింస (డొమెస్టిక్ వయొలెన్స్) సెల్‌కు గాజువాక ప్రాంతానికి చెందిన ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదు.

"ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మళ్లీ పిల్లలు వద్దని చెప్పాను. అయినా వినలేదు. ఇప్పుడు మళ్లీ పాప పుట్టింది. నువ్వు పుట్టింటికి వెళ్లిపో అంటున్నారు. పిల్లలను కూడా పట్టించుకోవడం లేదు. నా తల్లిదండ్రులు ఆస్తులు అమ్మి పెళ్లి చేశారు. ఇప్పుడు నాతోపాటు మరో ముగ్గురి భారాన్ని మోసే స్థోమత వాళ్లకు లేదు. ఏం చేయాలో తెలియడం లేదు. మీరే న్యాయం చేయాలి'

- ఇదీ మధురవాడ ప్రాంతానికి చెందిన మరో మహిళ ఫిర్యాదు.

విశాఖపట్నం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి):

**ఆడపిల్ల పుడితే చాలామంది లక్ష్మీదేవి పుట్టిందని సంతోషిస్తారు. కానీ, కొద్దిమంది ఇప్పటికీ ఆడపిల్లలను భారంగా భావిస్తున్నవాళ్లు ఉన్నారు. అమ్మాయి పుట్టిందని కట్టుకున్న భార్యను వదిలేసేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇటువంటి కేసులు ఎంవీపీ కాలనీలోని డొమెస్టిక్ వయులెన్స్ సెల్‌లో నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ 20కిపైగా నమోదైనట్టు అధికారులు చెబుతున్నారు.**

### ఈ ఏడాది 20 కేసులు..

ఆడపిల్ల పుట్టిందని భార్యను వేధిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది నమోదైన 20 కేసుల్లో కొత్తగా వివాహమైనవారు ఐదుగురు ఉన్నారు. రెండో కాన్పులో ఆడపిల్ల పుట్టిందని మరో పది మంది వరకు, మూడో కాన్పులోనూ ఆడ పిల్ల పుట్టడంతో మరో ఇద్దరు ఇటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరైతే మూడోసారి గర్భం వచ్చినప్పుడు ముందుగానే పరీక్ష చేయించి ఆడ పిల్ల ... మిగతా 8వ పేజీలో




సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ నేతలు

## పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు

అనకాపల్లిలోని నెహ్రూచౌక్‌లో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. - వార్త 8వ పేజీలో..

## ఉత్తరాంధ్ర అభివృద్ధిలో సీఎం రమేశ్ పాత్ర కీలకం

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ నియమితులైన సందర్భంగా ఆయనను శనివారం విశాఖలోని ఓ హోటల్‌లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, సుందరపు విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. - 8లో




అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేశ్ దంపతులను సత్కరిస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, సుందరపు విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

# మందకొడిగా అపార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

## ఆధార్‌లో తప్పులు ఉండడంతో ఆలస్యం

- ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం
- జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్ వరకు 2,55,757 మంది విద్యార్థులు
- వారం క్రితం ఆన్‌లైన్‌లో నమోదు ప్రారంభం
- ఇప్పటి వరకు 30,782 మందికే రిజిస్ట్రేషన్




నర్సీపట్నం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి):

**కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలోనే విద్యార్థులకు ఇవ్వాలనుకున్న అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు కార్డు ప్రక్రియ జిల్లాలో మందకొడిగా సాగుతోంది. ఆధార్ కార్డులో విద్యార్థుల పుట్టిన తేదీ, పేర్ల స్పెల్లింగ్‌లో తప్పులు ఉండడంతో రిజిస్ట్రేషన్‌కి అవాంతరం ఏర్పడుతున్నది.**

కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి 12 అంకెలతో కూడిన అపార్ గుర్తింపు కార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వారం రోజుల క్రితం తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ప్రారంభించారు. శుక్రవారం నుంచి ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని ఆదేశాలు వచ్చాయి. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో 1,813 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 145 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలు ఉన్నాయి. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు 2,55,757 మంది ఉన్నారు. కాగా శనివారం ఉదయానికి 30,782 మందికి రిజిస్ట్రేషన్లు ... మిగతా 8వ పేజీలో

# ఇసుక అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు

## కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరిక



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, చిత్రంలో జేసీ జాహ్నవి, ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి):

వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాధికారులతో కలెక్టర్ మాట్లాడారు. వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో వాల్టా చట్టాన్ని అమలు చేయాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇసుకపై సీనరేజ్, జీఎస్టీ రద్దు చేసిందన్నారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక అవసరాలకు నదుల్లో ఇసుక సేకరించేవారు స్థానిక అధికారులకు సమాచారం అందించిన తరువాత మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుందని సూచించారు. జేసీ జాహ్నవి మాట్లాడుతూ ఇసుక తీసుకెళ్లే వాహనాలపై ఉచిత ఇసుక పథకం బ్యానర్ ఉండాలన్నారు. బల్క్ బుకింగ్ ద్వారా ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కేసులు పెట్టడమే కాకుండా పీడీ యాక్టును ప్రయోగిస్తామన్నారు. ఇసుక రవాణాకు ఈ-ట్రాన్సిట్ ఫారం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో దయానిధి, గనుల శాఖాధికారి ఎం.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఉచిత ఇసుక పాలసీ అమలుకు కసరత్తు

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

ఉచిత ఇసుక పాలసీని పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. వ్యక్తిగత అవసరాల కోసం నదుల్లో ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, మాకవరపాలెం, ఎలమంచిలి, ఎస్.రాయవరం, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల పరిధిలో 45 వరకు ఇసుక తవ్వకాలకు అవకాశాలున్నాయని మండల రెవెన్యూ, గనుల శాఖాధికారులు ఇప్పటికే గుర్తించారు. ఇంకా కొన్ని మండలాల్లో ఇసుక రీచ్‌ల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని గనుల శాఖాధికారులు చెబుతున్నారు. రెండు, మూడు రోజుల్లో జిల్లాలో నదీ పరివాహక ప్రాంతాల్లో ఎన్ని ఇసుక రీచ్ పాయింట్లకు అనుమతి ఇవ్వనున్నామనే దానిపై స్పష్టత వస్తుందని జిల్లా గనుల శాఖాధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు.

## విజయశ్రీ ఫార్మాలో ప్రమాదం

కార్మికుడికి తీవ్ర గాయాలు

పరవాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీలోని విజయశ్రీ ఆర్గానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు 25 అడుగుల ఎత్తు నుంచి లిఫ్ట్‌తో సహా ఓ కార్మికుడు కిందకు పడిపోవడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సాలాపు కనకారావు అనే కార్మికుడు గత కొంతకాలంగా విజయశ్రీ ఆర్గానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం విధులకు హాజరయ్యాడు. పరిశ్రమకు చెందిన లిఫ్ట్ మొరాయించడంతో దాన్ని సరిచేస్తుండగా ఒక్కసారిగా లిఫ్ట్‌తో పాటు అతను కూడా కిందకు పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే యాజమాన్యం అతనిని విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించింది.

## 'అభిజిత్' ఎదుట కార్మికులు ఆందోళన



లే ఆఫ్ ఎత్తివేయాలని కార్మికుల ఆందోళన

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సెజ్‌లో గల అభిజిత్ కర్మాగారాన్ని వెంటనే పునఃప్రారంభించాలని కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్మాగారం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికులకు లేఆఫ్ ప్రకటించిన పన్నెండు రోజుల నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కర్మాగారాన్ని వెంటనే తెరిపించి, కార్మికులను ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రొంగలిరాము, సోమునాయుడు,కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం


అమలాపురంలో హోమాలు చేస్తున్న దృశ్యం

నక్కపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమలాపురం గ్రామంలో నూతన కనక మహాలక్ష్మి, బంగారమ్మ, నూకాలమ్మ (ముగ్గురమ్మల) ఆలయ సముదాయ ప్రారంభోత్సం నిర్వహించారు. శనివారం ఉదయం వేద పారాయణ, పంచగవ్య ప్రాశన, జలాధి,క్షీరాధివాసం, నిత్య హోమాలు, విగ్రహ వాస్తు పూజ, హోమాలు తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. దాతలు గ్రామ పెద్దల సహకారంతో రూ.లక్షలాది వ్యయంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రారంభోత్సవాల్లో భాగంగా ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పారు.

### పంచాయతీల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

రాంబిల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో శనివారం సాయంత్రం ఆర్వో ప్లాంట్, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రతి పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.జయమాధవి, ఈవోపీఆర్డీ రాజు, టీడీపీ, జనసేన రాంబిల్లి మండల అధ్యక్షులు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, ఎంపీటీసీ సభ్యులు అల్లవరపు నాగేశ్వరరావు, సన్యాసిరావు, మాజీ సర్పంచ్ ఎస్.సాయి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంపద కేంద్రం తనిఖీ


ఉపమాకలో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో సీతారామరాజు

నక్కపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక గ్రామంలో సంపద తయారీ కేంద్రాన్ని శనివారం ఎంపీడీవో డీ సీతారామరాజు తనిఖీ చేశారు. వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ రిలీజ్ తేదీలను డిస్‌ప్లే బోర్డుపై రాయాలని ఆదేశించారు. గ్రామంలో సకాలంలో తడి, పొడి చెత్తలను సేకరించి సంపద కేంద్రానికి తరలించాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ ప్రగడ వీరబాబు, మనబాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అయోడైజ్‌డ్ ఉప్పుతో ఆరోగ్యం


వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న సేఫ్టీ ఆఫీసర్ రవికుమార్

కోటవురట్ల, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): అయోడైజ్డ్ ఉప్పు వాడితే ఆరోగ్యంగా జీవించవచ్చునని అనకాపల్లి జిల్లా సేఫ్టీ ఆఫీసర్ బి రవికుమార్ అన్నారు. అయోడిన్ లోపం నివారణ దినోత్సవం సందర్భంగా కోటవురట్లలో శనివారం వ్యాపారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అయోడైజ్డ్ ఉపయోగాలు,ప్రాముఖ్యతను వివరించారు. అయోడైజ్డ్ లోపం వల్ల పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపించడం, గర్భిణులకు గర్భ స్రావం జరుగుతాయన్నారు. అయోడైజ్డ్ ఉప్పులేకుండా ఆహార పదార్థాలు తయారు చేసి వి క్రయించే వ్యాపారులపై కఠినమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.


పాయకరావుపేట సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న చిట్టిబాబు, నాయకులు


ఎలమంచిలిలో నమోదు కార్యక్రమంలో చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు

# సభ్యత్వ నమోదులో ముందుండాలి

▸ పాయకరావుపేట టీడీపీ నాయకుడు చిట్టిబాబు

పాయకరావుపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో జిల్లాలోనే మండలం ముందంజలో ఉండాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టి జిల్లాలో ముందంజలో ఉండేలా పార్టీ శ్రేణులు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీనుతోపాటు నాయకులు బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, మలిపెద్ది వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు, ఎం.రమాకుమారి, జూరెడ్డి ప్రసాద్, కంచి మాణిక్యం, రావాడ గోవిందరెడ్డి, వేములపూడి అప్పారావు, సారధి వెంకటగిరిధర్, జి.భాస్కరచౌదరి, ఎం.దుర్గాప్రసాద్, సీహెచ్.పేర్రాజు పాల్గొన్నారు.

### 50 వేల మంది సభ్యత్వ నమోదు లక్ష్యం

**ఎలమంచిలి:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఇక్కడ పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో తొలుత సభ్యత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రగడ మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 50 వేల సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యతతో సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమంలో సాగాలన్నారు. రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తించడంతో పాటు మట్టి ఖర్చులకు రూ.10వేల ఆర్థిక సాయం ఉంటుందన్నారు. కార్యకర్తలకు విద్య, వైద్య రంగాలలో పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయమే స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ధూళి రంగనాయకులు, రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, నాయకులు గొర్లె నానాజీ, ఆడారి రమణబాబు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, ఇత్తంశెట్టి రాజు, ఆర్ఎస్ నాగేశ్వరరావు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, రాజాన నారాయణమ్మ, కరణం రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


నక్కపల్లిలో మాట్లాడుతున్న కొప్పిశెట్టి వెంకటేశ్

**నక్కపల్లి:** రాష్ట్ర హోం మంత్రి అనిత ఆదేశాల మేరకు చురుగ్గా సభ్యత్వాల నమోదు చేయాలని టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఉదయం టీడీపీ నేతలు వెంకటేశ్, కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి,గోసల చినతాతారావు తదితరులు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ్యత్వాల నమోదుకు శ్రీకారం చుట్టారు. అనంతరం గొడిచెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వాల నమోదుపై మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ పార్టీ నాయకులు నానేపల్లి రాఘవులు, దార్ల కృష్ణ తదితరులతో కలిసి కొప్పిశెట్టి వెంకటేశ్ సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు ఈ కార్య క్రమం విజయవంతం చేయాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు


తంగేడులో జరిగిన రెవెన్యూసదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని సత్యవరం గ్రామంలో శనివారం నిర్వహించిన రీ సర్వే భూ సమస్యల పరిష్కార గ్రామ సభలో ఆయన మాట్లాడారు. భూముల రీ సర్వేలో భూ విస్తీర్ణం, ఫొటో మిస్ మ్యాచింగ్ తదితర సమస్యలుంటే రైతులు ఈసభలో అర్జీలు ఇస్తే 15 రోజులలో వాటిని పరిష్కరిస్తామన్నారు. సత్యవరం రెవెన్యూ పరిధిలో సత్యవరం, మాసాహెబ్‌పేట, గోపాలపట్నం, మంగవరం, పెదరాంభద్రపురం గ్రామాలకు చెందిన రైతులు గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే తలెత్తిన సమస్యలను ఈ సందర్భంగా సభలోవివరించారు. గ్రామ సభలో 88 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకిలేటి రాము, రీసర్వే డి.టి రాజేంద్రప్రసాద్, ఆర్ఐ త్రినాథ్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


సత్యవరంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

### భూ సమస్యలపై 88 దరఖాస్తులు

**కోటవురట్ల:** వివిధ సమస్యలపై రైతుల నుంచి 88 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ తిరుమలబాబు అన్నారు. శనివారం మండలం తంగేడు సచివాలయంలో రెవెన్యూసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన భూ రీసర్వేలో హెచ్చుతగ్గులుతదితర లోపాలు ఉంటే ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఇతర సమస్యలు తమదృష్టికి తీసుకు వస్తే వాటిని 15రోజుల వ్యవధిలో పరిష్కారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సాగి సీతాబాబురాజు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, సర్వేయర్ శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ కోరుప్రోలుశివ పాల్గొన్నారు.

## ప్రజావసరాల పనులపై ప్రత్యేక దృష్టి

▸ జడ్పీ సీఈవో నారాయణమూర్తి వెల్లడి


మాట్లాడుతున్న సీఈవో నారాయణమూర్తి

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజావసరాలకు సంబంధించిన పనులను పంచాయతీల్లో గుర్తించి, వాటి అమలుకు ప్రతిపాదిస్తున్నామని జడ్పీ సీఈవో నారాయణమూర్తి తెలిపారు. ఇక్కడి ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నట్టు చెప్పారు. విజు వల్ ఎసెర్ట్స్ పనులపై ఎక్కువగా దృష్టిసారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సగం నిర్మాణంలో నిలిచిపోయిన సామాజిక, హెల్త్ సెంటర్ల భవనాలతో పాటు తాగునీటికి అవసరమైన పనులు చేస్తే ప్రజలకు తక్షణ ఉపయోగకరంగా ఉంటుందని భావించి వాటికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా 39 మండలాల్లో మార్పులు చేశామని వివరించారు. ఇలాంటి పనులు చేసేందుకు ఎంపీపీలు, జడ్పీటీసీలు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. నవంబరులో ఈ పనులన్నీ ప్రారంభిస్తామని, జనవరిలోగా చేయాని నిర్దేశించినా మార్చినాటికి పూర్తవుతాయని తెలిపారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరరావు, ఏవో డి.కృష్ణ పాల్గొన్నారు.

### 'ప్రైవేటు హాస్టల్ కేర్‌టేకర్‌ను శిక్షించాలి'


తహసీల్దార్‌కు వినతి అందిస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లైన్ కొత్తూరులో గల ప్రైవేటు హాస్టల్‌లో చదువుతున్న బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన హాస్టల్ కేర్‌టేకర్‌పై సమగ్ర విచారణ జరిపించి, చట్టప్రకారం శిక్షించాలని తహసీల్దార్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ వినతి పత్రం అందజేశారు. ఫెడరేష్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవ, మణికంఠ తదితరులతో కలిసి తహసీల్దార్‌కు కేర్ టేకర్ తీరును వివరించారు. వెంటనే విచారణ జరపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శ్యామ్, కిరణ్ పాల్గొన్నారు.

**బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్**

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుమారపురంలో బాలికపట్ల అనుచితంగా ప్రవర్తించిన యువకుడికి కోర్టు రిమాండ్ విధించినట్టు అచ్యుతాపురం సీఐ నమ్మి గణేష్ తెలిపారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. శనివారం ఎలమంచిలి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పారి శ్రామిక అభివృద్ధే లక్ష్యం

▸ ఎంపీ సీఎం రమేశ్

బుచ్చెయ్యపేట, అక్టోబరు 26: అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. ఆయన శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లె శ్రీరామూర్తి పి.భీమవరంలో నిర్వహించిన ఆత్మీయత సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెలలో అనకాపల్లి జిల్లాకు పీఎం మోదీ వస్తున్నట్టు వెల్లడించారు. నక్కపల్లిలో కొత్తగా మంజూరైన ఇండ స్ట్రీయల్ కారిడర్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీల టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. మరిన్ని భారీ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. మాడుగుల ప్రాంతంలో సెజ్ మంజూరుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. అనేక రంగాలకు చెందిన పరి శ్రమలు స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి అండగా ఉంటామని ఎంపీ రమేష్ అన్నారు. ఈ సమావేశంల ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, బండారు సత్యనారాయణమూర్తి, ఏపీ రా ష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు.

### 'మైహోమ్' సేవలకు ప్రశంసలు


కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న పరిశ్రమ ప్రతినిధి

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ములకలాపల్లిలో గల మైహోమ్ సిమెంటు పరిశ్రమ చేపడుతున్న సామాజిక అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణణ్ అభినందించారు. ఈ మేరకు శనివారం పరిశ్రమ ప్రతినిధికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సంస్థ సీఎస్ఆర్ నిధులతో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతోంది. ఎలమంచిలిలోని బీసీ వసతి గృహాన్ని తీర్చిదిద్దుతోంది. ఈ పనులకు గుర్తింపుగా కలెక్టర్ ప్రశంసా పత్రం అందించినట్టు పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్.చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ డీజీఎం ఎల్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఉపమాకలో స్వచ్ఛతా హీ సేవా


ఉపమాకలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

నక్కపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక, దేవవరం, నక్కపల్లి గ్రామాల్లో శనివారం ఎంపీడీవో డీ సీతారామరాజు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఉపమాకలో జడ్పీ కో-ఆప్షన్ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు వెంకటేశ్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మనబాల తాతారావు, కొప్పిశెట్టి శ్రీను, దొర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధి సిబ్బందితో కలిపి అవగాహన ర్యాలీ చేపట్టారు.

**శ్రీరాంపురంలో..**

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాలను తొలగించినట్టు సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది డ్రైనేజీలలో పూడికను తొలగించారు.


కైలాసపట్నంలో చెత్తను తొలగిస్తున్న ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, ఉద్యోగులు

**కోటవురట్ల:** కైలాసపట్నం గ్రామపంచాయతీలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడేకార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయం సమీపంలో పేరుకు పోయి ఉన్న చెత్తచెదారం శ్రమదానంగా తొలగించారు. రోడ్ల పక్కన బహిరంగ మల, మూత్ర విసర్జనతో నష్టాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంతో వ్యాధులు దరిచేరవన్నారు. ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు,. దీని వల్ల దోమలు వృద్ధి నిరోధించడం సాధ్యమవుతుందన్నారు. ఫలితంగా విష జ్వరాలు ప్రబలవన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కాశీవిశ్వనాథం, పంచాయతీకార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీని కలిసి ఎమ్మెల్యే 'సుందరపు'


ఎస్పీకి పుష్పగుచ్ఛమిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అం దజేసి శాలువా కప్పి సత్కరించారు.
- అచ్యుతాపురం

# ఉత్సాహంగా జిల్లా స్థాయి యోగా పోటీలు

నక్కపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాల పరిధిలో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకులాలకు చెందిన బాల, బాలికలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్ -17, అండర్ -14 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వేంపాడు హైస్కూల్ హెచ్ఎం మూర్తి రాజు, పీఈటీ రామ్ కుమార్, వేంపాడు సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామపెద్దలు అయినంపూడి మణిరాజు, సురేశ్ రాజు, పల్లా రాంబాబు ఈ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 219 బాల,బాలికలు, పీఈటీలు 35 మంది హాజరయ్యారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

### విజేతలు వీరే

అండర్ -17 బాలుర విభాగంలో పీ పవన్ కుమార్, పీ యువరాజు, ఎస్.అభిరాం, ఎన్.అనిల్ కార్తీక్, ఎల్‌డీ వినయ్, జీ గణేశ్, కే జశ్వంత్, టీ హేమ వర్ధన్, డీఎల్ నర్సింహ, ఎస్. పవన్ కుమార్ విజేతలుగా నిలిచారు. అండర్ -17లో జీ భవిత , కె.ప్రణతి, బీ శ్రీముఖి, కే వెంకట వైష్ణవి, టీ శరణ్యశ్రీ, పీ శైలజ, జే యశస్విని, పీ తబిత జ్యోత్స్న, వై దేవి విజేతలుగా నిలిచారు. అండర్ -14 బాలికల విభాగంలో ఎస్ ఝాన్సీ లక్ష్మి, డీ హర్షిత, బీ వైష్ణవి, ఎస్. కౌశిక, బీ యశస్విని, జే ఇంద్రజ, ఏ గీతిక, బీ జయశ్రీ, హర్షవర్ధిని, జీ ప్రన్వి, విజేతలుగా నిలిచారు. బాలుర విభాగంలో కె.వెంకట్, పీ గోపాలరావు, బీ బంగారురాజు, పీ క్రాంతి సాగర్, కె.నవనీత్, కె.సందీప్, ఎం.హర్ష, పి.నిఖిల్, ఎం.శేషగిరి, ఆర్ వినయ్ యశ్వంత్ గెలిచారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.


పోటీల్లో ఆసనాలువేస్తున్న చిన్నారులు

### గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఎంపీడీవో


వాడనర్సాపురంలో పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

రాంబిల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి ) : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఎన్.జయమాధవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా మత్స్యకార గ్రామమైన వాడనర్సాపురంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై పంచాయతీలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ టీవీఎస్ రాజు, సర్పంచ్ కె.రామారావు, కో-ఆప్షన్ సభ్యుడు పెంటయ్య, ఆర్‌వైడీఎస్ కార్యదర్శి ఎస్.నూకరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అచ్యుతాపురం/రూరల్ : హరిపాలెం పీహెచ్‌సీలో శనివారం స్వచ్ఛతా హీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పరిసరాలను తీర్చిదిద్ది పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి సూరిశెట్టి శ్రీనివాశ్, నోడల్ అధికారి సునీత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉమామహేష్, గణేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో గౌరమ్మ సంబరాలు

» వేల్పుల వీధి, కుంచావారి వీధిలో కొలువుదీరిన ఆది దంపతులు » తొలుత పట్టణంలో మేళతాళాలతో భారీగా ఊరేగింపు



వేల్పులవీధిలో కొలువుదీరిన గౌరీపరమేశ్వరులు, పురవీధుల్లో గౌరమ్మను ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన వేల్పుల వీధి, కుంచావారివీధి గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవాలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేల్పుల గణేశ్ ఇంటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు బయల్దేరి పీటీడీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న పొలాల్లో వరి దుబ్బులను సేకరించారు. అనంతరం వేల్పులవీధి మెయిన్ రోడ్డులోని అమ్మవారి ఆలయం వద్దకు ఊరేగింపుగా చేరుకున్నారు. అక్కడి గౌరీపరమేశ్వరుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధుల్లో ఊరేగించి ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వాకాడ బాబు, మద్దాల నూకరాజు, ఎస్.నరసింగరావు, పి.శ్రీకాంత్, వేల్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మెయిన్ రోడ్డులోని కుంచావారి గౌరీపరమేశ్వరుల నిలుపుదల మహోత్సవం వేడుకగా సాగింది. గౌరీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహానికి కుంచావారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం పట్టణ పురవీధుల గుండా ఊరేగించి మెయిన్‌రోడ్డులోని ఆలయంలో నిలుపుదల చేశారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆది దంపతులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంచావారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

## జమాదులపాలెం, పరవాడపాలెంలలో అనుపోత్సవం

కశింకోట, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జమాదులపాలెం, పరవాడపాలెం గ్రామాల్లో గౌరీపరమేశ్వరుల అనుపోత్సవం శనివారం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గౌరీపరమేశ్వరుల ఆలయాలు భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గౌరీపరమేశ్వరులను ముందుగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రాంకీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఒమ్మి సత్యనారాయణ, కాయల మురళీ, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్‌కుమార్, నిమ్మదల సన్యాసినాయుడు, కలగ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


జమాదులపాలెంలో గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న పీలా గోవింద సత్యనారాయణ


అనకాపల్లిలో సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న దాడి రత్నాకర్


కశింకోటలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

# ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వ నమోదు

సబ్బవరం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాల్లో పండగలా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ పిలుపునిచ్చారు. మండలంలోని ఇరువాడలో గల కల్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రూపాయల సభ్యత్వ రుసుం చెల్లిస్తే ప్రమాద బీమా రూ.ఐదు లక్షలు, సాధారణ మరణానికి రూ. రెండు లక్షలు పార్టీ నుంచి అందుతాయన్నారు. ఇంకా మరింత మేలు జరిగేలా మరికొన్ని కార్యక్రమాలకు అధినేత ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రతి మండలం నుంచి పది వేలు, కార్పొరేటర్లు నాలుగు వేలు చొప్పున నియోజకవర్గంలో 50 వేలకు తక్కువ కాకుండా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. అంతకు ముందు పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తల మధ్య, కూటమి పార్టీల మధ్య సమన్వం లోపించిందన్నారు. పార్టీ పెద్దలు దృష్టిసారించి సరిదిద్దాలని కోరారు. దీనిపై బాబ్జీ మాట్లాడుతూ జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమించారని, త్వరలోనే కూటమి నేతలు కూర్చొని అన్ని సరిదిద్దుతారని వివరించారు. మండలాల్లో, వార్డుల్లో వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేసి తనను ఆహ్వానిస్తే తన పరిధిలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నేతలు బర్నికాన బాబూరావు, పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, వియ్యపు చిన్నా, గండి దేముడు, వంశీదీప్ గండి, రెడ్డి నారాయణరావు, పల్ల తాతారావు, పెద్దాడ రమణమ్మ, ఆడారి నాగరాజు, కన్నంనాయుడు, కొరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


సబ్బవరం మండలం ఇరువాడలో సభ్యత్వ నమోదు తీసుకుంటున్న గండి బాబ్జీ తదితరులు

### డీవీఆర్ కార్యాలయంలో...

అనకాపల్లి టౌన్ : పట్టణంలోని లక్ష్మీనారాయణ నగర్‌లో గల టీడీపీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ శనివారం ప్రారంభించారు. ముందుగా శ్రీధరాల సూర్యనారాయణకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, ఎవరైనా తమ పేర్లను నమోదు చేసుకోదలిచినవారు పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రి దివాకర్‌రావు, ఇంటి సూరిబాబు, విల్లూరి రాము, బొడ్డేడ శంకరరావు, మళ్ల రాజా, మేడిశెట్టి సత్తిబాబు, అందే రమణ, కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కశింకోటలో...

కశింకోట : టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఇక్కడ పండగలా ప్రారంభమైంది. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హాజరై సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళీ ,వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్ కుమార్, ఎస్.కె.బాబర్ తదితరులు మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదుకు అంతా కృషి చేయాలని కోరారు. ముందుగా ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నైనంశెట్టి రమణారావు, నిమ్మదల సన్యాసినాయుడు, తాకాశి కృష్ణ, ఉగ్గిన రమణమూర్తి, కలగ సోమేశ్వరరావు, సత్తిబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుభాష పరిరక్షణ సమితి కన్వీనర్ రామ్మోహన్

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తెలుగు భాషను కాపాడుకుందామని తెలుగు భాష పరిరక్షణ సమితి కన్వీనర్ కె.రామ్మోహన్ పిలుపునిచ్చారు. శనివారం గవరపాలెం బాలికోన్నత పాఠశాలలో సమితి ఆధ్వర్యంలో తెలుగుకు వెలుగునిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మనైనా అమ్మభాషను కలలో మరువరాదని సూచించారు. భావితరాల కోసం తెలుగుభాషను కొనసాగిస్తూ రక్షించుకోవడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. కథా రచయిత జి.రంగబాబు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించే విధంగా కథలు, కవితలు, పద్యాలు రాయడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిష్లా తమ్మిరాజు, అమరజ్యోతి, మల్లేశ్వరి, పాఠశాల హెచ్ఎం జోత్స్న, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ


ఉపకార వేతనాలు అందుకున్న వారితో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

కశింకోట, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : బయ్యవరంలో ఉన్న సాగర్ సిమెంటు ఫ్యాక్టరీలో సమ్మిడి వీరారెడ్డి స్మారక మెరిట్ స్కాలర్‌షిప్ అవార్డు ప్రదానోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఎంఈవోలు పీవీ సురేష్, మూర్తి హాజరై మెరిట్ సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ సీజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడేళ్ళుగా ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 13 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకొని మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డులతో పాటు ఉపకార వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. సీనియర్ మేనేజర్ పి.వి.పాండురంగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : డీపీవో


పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న డీపీవో శిరీషారాణి

తుమ్మపాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలంలోని ప్రతి పంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి తెలిపారు. మేజర్ పంచాయతీ తుమ్మపాలలో పారిశుధ్యంపై చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుమ్మపాల పంచాయతీ పరిధిలో గల 18 వార్డుల్లో దాదాపు వంద మంది పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్థుల సైతం సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ పీవీవీఎస్ ప్రసాద్, పంచాయతీ ఈవో సత్యప్రసాద్, సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో రక్తదాన శిబిరం రేపు

కశింకోట, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న కశింకోటలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో జరగనున్న రక్తదాన, వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా అభివృద్ధికి పరిశ్రమలు కీలకం

» కలెక్టర్ విజయ కృష్ణన్ కితాబు » సీఎస్ఆర్ నిధులతో బాసటగా నిలుస్తున్న సంస్థల ప్రతినిధులకు ఘన సత్కారం


పరిశ్రమల ప్రతినిధుల సన్మానంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి కలెక్టరేట్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సేవ ద్వారా జిల్లా అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని పరిశ్రమల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)గా జిల్లా అభివృద్ధికి సహకరించిన పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా చేపడుతున్న కార్యక్రమాలు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నాయని ప్రశంసించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

జిల్లాలో గల విద్యార్థుల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధికి పరిశ్రమలు కీలకమని, జిల్లా యంత్రాంగం వారికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతూ పరిశ్రమలు సామాజిక బాధ్యతగా చేపడుతున్న కార్యక్రమాలు, అందించే సహాయం ప్రజల జీవితాల్లో మార్పునకు కారణమవుతున్నాయన్నారు. అనంతరం పరిశ్రమల ప్రతినిధులను కలెక్టర్ విజయకృష్ణన్ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో దయానిధి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురం పంచాయతీ మూలపేట గ్రామానికి చెందిన ఓ యువకుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మూలపేట గ్రామానికి చెందిన పోతిని చంద్రశేఖర్(28) వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం మార్కెట్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చాడు. వచ్చిన వెంటనే కడుపులో నొప్పి వస్తుందని కుటుంబసభ్యులకు చెప్పి ఇంటి మొదటి అంతస్థులోని గదిలోకి వెళ్లి తలుపు గడియ పెట్టేశాడు. కొద్దిసేపటి తరువాత కుటుంబసభ్యులు మేడపై ఉన్న చంద్రశేఖర్ గది తలుపులు తట్టగా తీయలేదన్నారు. బలవంతంగా తలుపులు తోసుకుని లోపలకి వెళ్లగా చంద్రశేఖర్ ఫ్యాన్ హుక్కుకు ఉరి వేసుకుని ఉన్నాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## 'ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు'

తుమ్మపాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు పేర్కొన్నారు. శనివారం పాపయ్యపాలెం, సంతపాలెం, మామిడిపాలెం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటను దళారీల బారిన పడకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. వ్యవసాయాధికారులు మళ్ల నాగేశ్వరరావు, వి.వీరునాయుడు, సత్యవేణి, సాయి శ్యామలా పాల్గొన్నారు.

### నేడు నూకాంబిక ఆలయ హుండీ లెక్కింపు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జి ఈవో ఎన్.సుజాత తెలిపారు. హుండీ లెక్కింపు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానుందన్నారు. ఈ లెక్కింపునకు విచ్చేసే భక్తులు పంచె, కండువా ధరించి ఉదయం ఎనిమిది గంటలకు దేవస్థానం వద్ద హాజరై కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

### విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తొమ్మిది, పది తరగతి విద్యార్థులకు 'ఆంధ్ర రాష్ట్ర అవతరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు పాత్ర' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం తెలిపారు. విద్యార్థులు నేరుగా పైన సూచించిన అంశంపై వ్యాసరచన చేసి ఈనెల 30వ తేదీ లోగా బల్లా నాగభూషణం, ఇంటి నెంబరు 10-01-88, పిళ్లావారి వీధి, అనకాపల్లి అడ్రస్‌కు పోస్టు చేయాలని కోరారు.

### ఫ్లోరోసిస్ వ్యాధులపై అవగాహన అవసరం

తుమ్మపాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఫ్లోరోసిస్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేషనల్ ఫ్లోరోసిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విశ్వనాథం పేర్కొన్నారు. శనివారం తుమ్మపాల జడ్పీహెచ్ స్కూల్‌లో ఫ్లోరోసిస్ వ్యాధిపై ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిగిన ఉప్పును మాత్రమే వాడాలన్నారు. శుద్ధి జలాలను తాగితే తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి.రాణి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

సబ్బవరం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 24న అనకాపల్లిలో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఉమ్మడి జిల్లాల బాల, బాలికల టెన్నికాయట్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో తమ పాఠశాలకు చెందిన పి.సాగర్ అండర్-17, ఎస్.గిరీష్, ఒ.రవికిశోర్ అండర్-14, పి ప్రవీణ్‌కుమార్ అండర్-19 విభాగాల్లో అద్భుత ప్రతిభ చూపారన్నారు.

## గురుకులంలో వ్యాసరచన పోటీలు

తుమ్మపాల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి పట్టణంలోని గవరపాలెంలో గల గురుకుల పాఠశాలలో శనివారం అబ్దుల్‌కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ స్వామి ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఆడారి బుచ్చిరామ్, బుద్ద జోగినాయుడు, వాసుపల్లి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.


విజేతలతో పోటీల నిర్వాహకులు


కశింకోట మండలం జెడ్.తునిలో ర్యాలీ

## గ్రామాల్లో 'స్వచ్ఛత హీ సేవా'


సబ్బవరంలో తుప్పల తొలగింపు

సబ్బవరం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని డీపీవో ఆర్.శిరీషారాణి సూచించారు. సబ్బవరంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో అధికారులతో కలిసి భాగస్వాములయ్యారు. చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్సీ నాగలక్ష్మి, మండల ప్రత్యేకాధికారిణి కిరణకుమారి, ఎంపీడీవో పి.పద్మజ, ఈవోపీఆర్డీ బి చైతన్య, పంచాయితీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని జట్టపురెడ్డితుని, కశింకోట గ్రామ పురవీధుల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఎ.రవికుమార్ హాజరూ చీపురు చేతబట్టి చెత్తను తొలగించారు.

# ప్రజావసరాల పనులపై ప్రత్యేక దృష్టి

**▸ జడ్పీ సీఈవో నారాయణమూర్తి**


మాట్లాడుతున్న సీఈవో నారాయణమూర్తి

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజావసరాలకు సంబంధించిన పనులను పంచాయతీల్లో గుర్తించి, వాటి అమలుకు ప్రతిపాదిస్తున్నామని జడ్పీ సీఈవో నారాయణమూర్తి తెలిపారు. ఇక్కడి ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నట్టు చెప్పారు. విజువల్ ఎసెర్ట్ పనులపై ఎక్కువగా దృష్టిసారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సగం నిర్మాణంలో నిలిచిపోయిన సామాజిక, హెల్త్ సెంటర్ల భవనాలతో పాటు తాగునీటికి అవసరమైన పనులు చేస్తే ప్రజలకు తక్షణ ఉపయోగకరంగా ఉంటుందని భావించి వాటికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా 39 మండలాల్లో మార్పులు చేశామని వివరించారు. ఇలాంటి పనులు చేసేందుకు ఎంపీపీలు, జడ్పీటీసీలు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. నవంబరులో ఈ పనులన్నీ ప్రారంభిస్తామని, జనవరిలోగా చేయాని నిర్దేశించినా మార్చినాటికి పూర్తవుతాయని తెలిపారు. అంతకు ముందు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరరావు, ఏవో డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రశస్త యాప్‌ను ఉపాధ్యాయులు వినియోగించాలి'

అచ్యుతాపుర,ం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రశస్త యాప్‌ను ఉపాధ్యాయులంతా తమ సెల్‌ఫోన్‌లలో నిక్షిప్తం చేసుకోవాలని సర్వశిక్ష అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ శకుంతల అన్నారు. శనివారం ఆమె ఇక్కడి ఎంఆర్‌సీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా యాప్ నిక్షిప్తంలో సమస్యలపై ఎంఈవో దేవరాయలుతో చర్చించారు.



# పంచాయతీల ప్రగతే లక్ష్యం : ఎమ్మెల్యే


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుందరపు

రాంబిల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో శనివారం సాయంత్రం ఆర్‌వో ప్లాంట్, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రతి పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.జయమాధవి, ఈవోపీఆర్‌డీ రాజు, టీడీపీ, జనసేన రాంబిల్లి మండల అధ్యక్షులు వి.దినబాబు, పప్పల నూకన్నదొర, ఎంపీటీసీ సభ్యులు అల్లవరపు నాగేశ్వరరావు, సన్యాసిరావు, మాజీ సర్పంచ్ ఎస్.సాయి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# 'మైహోమ్ ' సేవలకు ప్రశంసలు


కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న పరిశ్రమ ప్రతినిధి

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ములకలాపల్లిలో గల మైహోమ్ సిమెంటు పరిశ్రమ చేపడుతున్న సామాజిక అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అభినందించారు. ఈ మేరకు శనివారం పరిశ్రమ ప్రతినిధికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సంస్థ సీఎస్ఆర్ నిధులతో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతోంది. ఎలమంచిలిలోని బీసీ వసతి గృహాన్ని తీర్చిదిద్దుతోంది. ఈ పనులకు గుర్తింపుగా కలెక్టర్ ప్రశంసా పత్రం అందించినట్టు పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్.చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ డీజీఎం ఎల్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



### పాల సేకరణ ధర పెంచాలని ఆందోళన

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : విశాఖ డెయిరీ ఆవుపాల సేకరణ ధరను పెంచాలని కోరుతూ సోమలింగపాలెం పాల కేంద్రం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులు శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, సీఐటీయూ మండల కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ ప్రస్తుతం పాల సేకరణ ధర పెంచాల్సిందిపోయి తగ్గించడం తగదన్నారు.

## 'అభిజిత్' ఎదుట కార్మికులు ఆందోళన



సంస్థను తెరిపించి, లే ఆఫ్ ఎత్తివేయాలని కార్మికులు నినాదాలు

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సెజ్‌లో గల అభిజిత్ కర్మాగారాన్ని వెంటనే పునఃప్రారంభించాలని కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్మాగారం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికులకు లేఆఫ్ ప్రకటించిన పన్నెండు రోజుల నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కర్మాగారాన్ని వెంటనే తెరిపించి, కార్మికులను ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రొంగలి రాము, సోమునాయుడు తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు లక్ష్యం

- సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన విజయమే స్ఫూర్తిగా శ్రేణులు ముందుకు సాగాలి
- టీడీపీ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, చలపతిరావు పిలుపు


టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఇక్కడ పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో తొలుత సభ్యత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రగడ మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 50 వేల సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యతతో సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమంలో సాగాలన్నారు. రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తించడంతో పాటు మట్టి ఖర్చులకు రూ.10వేల ఆర్థిక సాయం ఉంటుందన్నారు. కార్యకర్తలకు విద్య, వైద్య రంగాలలో పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయమే స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ధూళి రంగనాయకులు, రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, నాయకులు గొర్లె నానాజీ, ఆడారి రమణబాబు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, ఇత్తంశెట్టి రాజు, ఆర్‌ఎస్ నాగేశ్వరరావు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, రాజాన నారాయణమ్మ, కరణం రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసి ఎమ్మెల్యే 'సుందరపు'



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువా కప్పి సత్కరించారు. - అచ్యుతాపురం



## బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుమారపురంలో బాలికపట్ల అనుచితంగా ప్రవర్తించిన యువకుడికి కోర్టు రిమాండ్ విధించినట్టు అచ్యుతాపురం సీఐ నమ్మి గణేష్ తెలిపారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. శనివారం ఎలమంచిలి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు.

## ప్రైవేటు హాస్టర్ కేర్‌టేకర్‌ను శిక్షించాలని వినతి


తహసీల్దార్‌కు వినతి అందిస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

ఎలమంచిలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లైన్ కొత్తూరులో గల ప్రైవేటు హాస్టల్‌లో చదువుతున్న బాలిక పట్ల అసభకరంగా ప్రవర్తించిన హాస్టల్ కేర్‌టేకర్‌పై సమగ్ర విచారణ జరిపించి, చట్టప్రకారం శిక్షించాలని తహసీల్దార్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ వినతి పత్రం అందజేశారు. ఫెడరేష్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవ, మణికంఠ తదితరులతో కలిసి తహసీల్దార్‌కు కేర్ టేకర్ తీరును వివరించారు. వెంటనే విచారణ జరపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శ్యామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఎంపీడీవో


పారిశుధ్య పనులు చేపడుతున్న అధికారులు

రాంబిల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి ) : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఎస్.జయమాధవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా మత్స్యకార గ్రామమైన వాడనర్సాపురంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై పంచాయతీలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బీవీఎస్ రాజు, సర్పంచ్ కె.రామారావు, కో-ఆప్షన్ సభ్యుడు పెంటయ్య, ఆర్‌వైడీఎస్ కార్యదర్శి ఎస్.నూకరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

అచ్యుతాపురం/రూరల్ : హరిపాలెం పీహెచ్‌సీలో శనివారం స్వచ్ఛతా హీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పరిసరాలను తీర్చిదిద్ది పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి సూరిశెట్టి శ్రీనివాశ్, నోడల్ అధికారి సునీత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉమామహేష్, గణేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా

మాజీ మంత్రి మణికుమారి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న మాజీ మంత్రి మణికుమారి తదితరులు



హుకుంపేటలో సభ్యత్వ నమోదు..



అరకులో సభ్యత్వ నమోదుచేస్తున్న నాయకులు

జి.మాడుగుల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించేలా అధిష్ఠానం పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం చేపడుతుందని మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సభ్యత నమోదును పార్టీ అభిమానులు కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సోమెలి చిట్టిబాబు, తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కె.వెంకట సురేశ్‌కుమార్, ఎస్.నాగబ్బాయి, ఎంపీటీసీలు జి.అప్పారావు, కె.చిన్నకొండబాబు, లక్ష్మణరావు, ఎం.మత్స్యరాజు, నాయకులు సన్నిబాబు, కృష్ణమూర్తి, కె. బొంజుబాబు, ఎం. నారాయణ రాజు, కె.పిన్నయ్య పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు ఆధ్వర్యంలోని శనివారం విస్తృతంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. రూ. 100లతో సభ్యత్వం తీసుకుంటే.. ప్రమాదం భీమా రూ.5 లక్షలు, విద్య, వైద్యం తదితర అంశాల్లో మేలు చేకూరుతుందని బుజ్జిబాబు ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోని మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనందరావు, కార్యవర్గ సభ్యుడు ఎం. జోగులు. నాయకులు దొన్ను, సుం దరరావు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి: సివేరి దొన్నుదొర

హుకుంపేట; తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ అరకు ఇన్‌చార్జి సివేరి దోను దొర సూచించారు. స్థానిక మెయిన్ రోడ్డు సమీపంలోని శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు తులసీరావు అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజక వర్గం పరిధిలో ఉన్న ఆరు మండలాల్లో నేటి నుంచి పార్టీ నమోదును ముమ్మరంగా చేపట్టాలన్నారు. సీనియర్ నేత, జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, ఎంపీటీసీ మహేశ్వరావు, కోమ రమ్మ ,సాగరి సత్యవతి, సూర్యకాంతం, బొంజుబాబు, శంకర్ నాయుడు, సాగరి రాజరావు, చలపతిరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: అరకులోయలో టీడీపీ సభ్యత్వనమోదు శనివారం పెదలబుడు సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. సభ్యత్వాలు తీసుకున్న వారందరికీ రసీదులు అందజేశారు. పార్టీ పటిష్టతకు కృషిచేయాలని దాసుబాబు, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో అసంబ్లీ మహిళా అధ్యక్షురాలు కళావతి, మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి, పెదలబుడు ఎంపీటీసీ సభ్యులు ఎల్‌బీ బీమరాజు, నాయకులు బొరిబొరి లక్ష్మి, నాగరాజు ,అరుణ, దీన, త్రినాథ్, దామోదర్, అర్జున్, గంగమ్మ, తులావతి, చందు, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టనున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. సభ్యత్వం నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, టీఎస్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు సుబ్బరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి



మృతిచెందిన సరస్వతి

జి.మాడుగుల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : వ ుండ లం లోని ఉబ్బాసింగి పంచాయతీ కేంద్రానికి చెందిన ఉల్లంగి సరస్వతి పాము కాటుతో శనివారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం గ్రామ సమీపంలో పోడు వ్యవసాయంలో పనులు చేపడుతుండగా పాము సరస్వతిని కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యం పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందింది. మృతురాలు భర్త కర్రిపడాల్ ఎస్‌హెచ్‌జీ సేల్స్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## సింగర్భలో వైద్య శిబిరం

అనంతగిరి, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండిబ పంచాయతీ సింగర్భ గ్రామంలో అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారి జ్ఞానేశ్వరీ ఆధ్వర్యంలోని శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలువురు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం అందటంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు వైద్యాధికారి తెలిపారు. 35 మందికి హెచ్‌బీ, బీపీ, షుగర్ టెస్టులను చేశామన్నారు. అనంతరం ఆరుగురికి టైఫాయిడ్ కేసులు గుర్తించి, అనంతగిరి పీ హెచ్‌సీకి రిఫర్ చేశారు. ఏఎన్ఎం రత్నకుమారి, ఎంఎల్‌హెచ్‌పీ రజిని, హెల్త్ అసిస్టెంట్ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతోనే విద్యార్థి మృతి

- కొట్టిన నేరానికి వైస్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్
- ఇన్‌చార్జి డీడీ ఎల్.రజని

అరకులోయ, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): అరకులోయ గురుకుల బాలురు(పీవీటీజీ) ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థి బడ్నాయిని ప్రవీణ్‌కుమార్ అనారోగ్య సమస్యలతోనే మృతి చెందాడని గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 23వ తేదీన ప్రవీణ్‌కుమార్ తీవ్రమైన జ్వరం తో రక్తపు వాంతులు చేసుకోవడంతో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యుల సిఫార్సు మేరకు 24వ తేదీన విశాఖపట్నం కేజీహెచ్‌లో చేర్పించి, వైద్యులతో చికిత్స చేయించారు. కేజీహెచ్‌లో వైద్యులు విద్యార్థికి అవసరమైన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో విద్యార్థికి కిడ్నీ, ఊపిరితిత్తులు, తీవ్రమైన లివర్ సమస్యలతో బాధపడుతున్నట్టు వెల్లడైందన్నారు. దీంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించారన్నారు. వైద్యం పొందుతూ ఈనెల 25వ తేదీన విద్యార్థి మృతి చెందాడన్నారు. పదో తరగతి విద్యార్థి ప్రవీణ్‌కుమార్‌ను ఉపాధ్యాయుడు వై.రామనరసింహ కొట్టడం వలనే మృతిచెందాడని తల్లిదండ్రుల ఆరోపించారని ఇన్‌చార్జి డీడీ రజని తెలిపారు. విద్యార్థిని కొట్టడం నేరంగా భావించి టీచర్‌ని సస్పెండ్ చేశారన్నారు. విద్యార్థి మృతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

## స్వచ్ఛభారత్‌లో అందరూ భాగస్వాములు కావాలి



ట్రైబల్ మ్యూజియం ఆవరణలో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న కృపాకర్

అరకులోయ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టూరిజం డైరెక్టర్ రావిపాటి కృపాకర్ అన్నారు. శనివారం అరకులోయ ట్రైబల్ మ్యూజియం ఆవరణలో జిల్లా టూరిజం అధికారులతో కలిసి శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరకు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కూల్‌లో టూరిజం కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.మ్యూజియం, కళాగ్రామం ప్రాంగణంను పర్యాటక శాఖ అధికార్లు ప్రవీణ్‌కుమార్ ,దాసు సిబ్బంది పరిసరాలను శు భ్రం చేశారు. టూరిజం డైరెక్టర్ కృపారావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వ్యర్థాలను చెత్తబుట్టల్లోనే వేయాలన్నారు. అరకులాంటి పర్యాటక ప్రాంతం మరింత అందంగా తీర్చిదిద్దాలని కోరారు.

## మలేరియా నిర్ధారణ, నివారణ పక్కాగా చేపట్టాలి

### జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఎ.శాంతిప్రభ



బాలికలతో మాట్లాడుతున్న శాంతిప్రభ

పాడేరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మలేరియా నిర్ధారణ, దాని నివారణకు పక్కాగా చర్యలు చేపట్టాలని విశాఖపట్నం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ ఎ.శాంతిప్రభ అన్నారు. ఏజెన్సీ పర్యటనలో భాగంగా శనివారం ఆమె మండలంలో మినుములూరు పీహెచ్‌సీ, కందమామిడిలో బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. తొలుత పీహెచ్‌సీ పరిధిలో గుర్తించిన మలేరియా కేసులు, అందించిన వైద్య సేవలపై పీహెచ్‌సీ డాక్టర్ సాయిశ్రీని అడిగి తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ కేసులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. తర్వాత కందమామిడి ఆశ్రమ పాఠశాలలో 310 మంది బాలికలకు రక్త నమూనాలు తీసి మలేరియా నిర్ధారణకు పంపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి శేషయ్య, మలేరియా కన్సల్‌టెంట్ శ్రీనివాస్, ఆరోగ్య విస్తరణాధికారి జి.సింహాద్రి, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, హెల్త్ అసిస్టెంట్ ఎలీషారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పును మాత్రమే వినియోగించాలి

పాడేరురూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హోటల్స్ నిర్వాహకులు, వ్యాపారులు వంటల్లో అయోడిన్ ఉప్పును మాత్రమే వినియోగించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాలరావు సూచించారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవాల్లో భాగంగా శనివారం పాడేరులో హోటల్స్, వ్యాపారులుతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, గాయిటర్, గర్భిణీ స్త్రీల అబార్షన్స్, పిల్లలల్లో బుద్ధిమాంధవ్యం, చురుకుదనం లేక పోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్.రమేష్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీఏబీ.నందాజీ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గ్రీష్మా పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి




అరకులో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

పాడేరురూరల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): అరకు ఏపీఆర్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న బొడ్నాయిక్ ప్రవీణ్‌కుమార్ (15)మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపాల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్‌కృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు పాడేరులో శనివారం భారీ ర్యాలీ చేపట్టి, ఐ టీడీఏ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ పోలిపుట్టు గ్రా మానికి చెందిన బొడ్నాయిక్ ఈశ్వర్ నీలమ్మ కుమారుడు ప్రవీణ్‌కుమార్ అరకు ఏపీఆర్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడన్నారు. వారం రోజు క్రితం అకారణంగా వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థిని దారుణంగా కొట్టడంతో అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచాడరన్నారు. విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని, కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అరకులోయ:** అరకులోయ గురుకుల పీవీటీజీ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బడ్నాయిని ప్రవీణ్‌కుమార్ మృతికి కారణమైన పాఠశాల వైస్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని, మృతిచెందిన ప్రవీణ్‌కుమార్ కుటుంబానికి రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం అరకు ప్రధాన రోడ్డులో అంబేడ్కర్ జంక్షన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి జీవన్‌కృష్ణ, విద్యార్థి కుటుంబీకులు బడ్నాయిక్ సుబ్బారావు, నాగేశ్వరరావు, మత్సరాజు, పరుశురామ్, రామరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

**ముంచంగిపుట్టు:** అరకులో విద్యార్థి ప్రవీణ్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, విద్యార్థి మృతి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ పార్టీ డివిజన్ నేత, దారెల సర్పంచ్ పి.పాండురంగస్వామి డిమాండ్ చేశారు. అలాగే,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనిసీపీఎం, గిరిజన సంఘంనేతలు కె.త్రినాథ్, భీమరాజు కోరారు.

## గల్లంతైన మత్స్యకారుని కోసం గాలింపు

ముంచంగిపుట్టు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని డుడుమ జలాశయం దిగువ ప్రాంతంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన గిరిజనుడి ఆచూకీ కోసం గాలింపులు కొనసాగుతున్నాయి. లంతాపుట్టుకు చెందిన అగ్నిమాపక సిబ్బంది శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గెడ్డ పరిసర ప్రాంతంలో గాలింపులు చేపట్టినా ఆచూకీ తెలియరాలేదు. ఒనకడిల్లీ పంచాయతీ కుదుగూడ గ్రామానికి చెందిన గొల్లోరి శుక్ర గురువారం సాయంత్రం గల్లంతయిన విషయం తెలిసిందే. శు క్ర ఆచూకీ కోసం జలవిద్యుత్ కేంద్రానికి నీటి సరఫరాను నిలుపు చేశారు. దీంతో విద్యుత్ ఉత్పాదన శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు చేపట్టలేదు. సాయంత్రం చీకటి పడటంతో గాలింపులు నిలిపి వేసిన అనంతరం విద్యుత్ ఉత్పాదనను పునఃప్రారంభం చేశారు.

## తారురోడ్డుకు నిధులు మంజూరు చేయాలి: ఎంపీపీ

అనంతగిరి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామాలను కలుపుతూ, చీడివలస - బొంగిజ తారురోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని ఎంపీపీ శెట్టి నీలవేణి కోరారు. గత ప్రభుత్వంలోని సుమారు రూ. 3 కోట్లతో జరిగిన మట్టి రోడ్డు పనులు ఆమె శనివారం పరిశీలించారు. మండలానికి శివారులో ఉన్న కివర్ల, పినకోట, పెదకోట, జీనబాడు నాలుగు పంచాయతీలకు మేలు జరిగేలా.. చీడివలస నుంచి బొంగిజ మీదుగా తారురోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లుంగపర్తి సర్పంచ్ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

### హుకుంపేట ఎంపీపీ రాజుబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు

హుకుంపేట అక్టోబరు 26 ఆంధ్రజ్యోతి: గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు పూర్తికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కూడా రాజుబాబు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమాదేవి ఆధ్వర్యంలో సర్వ సభ సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని శాఖ ఆధికారులతో ఎంపీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాయన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న భూముల్లో రోడ్ల నిర్మాణాలకు అధికారులు ఆటంకం కలిగించవద్దన్నారు. ప్రజలకు మౌలిక సదుపయాల కల్పనకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్యలతో డోలీ మోతలతో గిరిజనుల నిండు ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అ ప్రమత్తంగా ఉండాలన్నారు.

పశువులకు క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు వైద్య సేవలందించాలన్నారు. ఐసీడీఎస్ అధికారులు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా ప్రతి నెలా అందేలా చర్యలు తీసుకోవడంలేదని, దీని వల్ల రక్తహీనతతో పలువురు మృతి చెందుతున్నారని పలువురు సర్పంచ్‌లు ఆ గ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఏవో సన్యాసిరావు ఇంజనీరింగ్ శాఖ ఆధికారులు సంజీవరావు, తహసీల్దార్ కృష్ణారావు, సీడీపీవో బాలచంద్రమణి, ఎంఈఓ చెల్లయ్య ఈశ్వరరావు, వైద్యాధికారి సౌజన్య, ఎస్ఐ సురేశ్, ఏపీవో మూర్తి, వైస్ ఎంపీపీ కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు మహేశ్వరరావు , కోమ రమ, గంజాయి సుశీల, ప్రియాంక, సర్పంచులు పూర్ణిమ శశిభూషణ్, బాకురు రమణ, రమేష్, సత్యనారాయణ, రంజిత్ బేసు తదితరులు పాల్గొన్నారు.

# ధరపతనం..బంతి రైతు దిగాలు

- హుకుంపేట సంతలో పూల విక్రయానికి పడిగాపులు
- కూరగాయలకూ లభించని గిట్టుబాటు ధర

భూమి చదును చేసి.. విత్తనాలు నాటి అవి అందుకురావడానికి రైతులు శ్రమ పెట్టుబడి ఎంతో ఉంటుంది. ఆరుగాలం పొలంలో రెక్కలుముక్కలుచేసుకుని పంట చేతికి వచ్చిన తర్వాత గిట్టుబాటు కాకపోతే వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కనీసం గ్రామాలనుంచి మోత కూలి దక్కని దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. హుకుంపేట సంతలో ఇలాంటి దుస్థితిలోనే కొట్టుమిట్టాడారు.



బంతి పూలతో వి క్రయం కోసం ఎదురుచూస్తున్న రైతులు



కుప్పలుగా ముల్లంగి దుంపలు

హుకుంపేట అక్టోబరు 26 (ఆంధ్రజోతి):

రైతులు పండించే పంటలకు సరైన ధరలు లేక నష్టపోతున్నారు. మండల కేంద్రమైన హుకుంపేట వారపు సంతలో శనివారం గ్రామాల నుంచి రైతులు విక్రయానికి తీసుకువచ్చిన కూరగాయలు, బంతి పూలకు కనీస ధరకు నోచుకోలేదు. బంతి పూలు కొనుగోలుకు ఎవరూ వాటివైపు కనీసం కన్నెత్తి చూడలేదు. ఉ దయం 9 గంటలు నుంచి ఎదురుచూసిన రైతులు చివరికి వ్యాపారులను బలవంతం చేసి తమకు నచ్చినంత ఇచ్చి తీసుకోవాలని వేడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. క్యాబేజీ రైతులు గతవారం కట్ట రూ. 150 కొనుగోలు చేయగా, ఈ వారం రూ. 30 నుంచి 50 వరకు ధర మా త్రమే పరిమితమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లం గత రెండునెలలుగా కిలో రూ. 130- రూ.180 వరకు పలికేది. గత రెండు వారాలుగా రూ.30 నుంచి 50 కొనుగోలు కొనుగోలు చేస్తున్నారు. నాగేలు దుంపలు కేవలం కిలో రూ.15 పలికింది. దీనికి తోడు తూనికల్లో మోసాలు చోటుచేసుకుంటున్నట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వారపు సంతల్లో మార్కెట్ కేంద్రాలను ఏర్పాటు మోసాలను నిరోధించవచ్చునని పలువురు గిరిజనులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న పీజీహెచ్‌ఎం కొండలరావు

చింతపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రా ష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలిక ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్టు పీజీ హెచ్ఎం జేఏ కొండలరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 24, 25తేదీల్లో కృష్ణాదేవిపేటలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని వం తల అనిత, ఎనిమిదో తరగతి విద్యార్థినులు మర్రి శ్రావణి, జోయిస్ ప్రియ, గెమ్మెలి చిన్నారులు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఈపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వీరిని ఉమ్మడి విశాఖజిల్లా తరఫున రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు నేషనల్ స్కూల్ గేమ్స్ అధికారులు ఎంపిక చేశారన్నారు. విద్యార్థినులు, పీడీ ఎల్. వరలక్ష్మిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో నూకరత్నం పాల్గొన్నారు.

## జల్‌జీవన్ మిషన్ నిధులు దోపిడీ

- సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలనర్స



మాట్లాడుతున్న అప్పలనర్స

చింతపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జల్‌జీవన్ మిషన్ పథకం నిధులను ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై దోపిడీ చేశారని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అప్పలనర్స ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 2,260రక్షిత మంచి నీటి పథకాలు మంజూరుకాగా 60శాతం పనులు పూర్తికాలేదన్నారు. ప్రతి గ్రామంలో ఈ పథకం పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ పథకాలకు సంబంధించిన నిధులు పూర్తిగా ఖర్చుచేసినట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తప్పుడు ఎం-బుక్‌లు నమోదుచేసి భారీ మొత్తంలో నిధులు దోచుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్యపడాల్, మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



డిగ్రీకళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్,ఎన్ఎస్ఎస్ పీవోలు

అరకులోయ, అక్టోబరు 26 ఆంధ్రజ్యోతి: ప్రతీ ఒక్కరూ తల్లి పేరున మొక్కను నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని స్థానిక డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్‌కుమార్‌నాయక్ విద్యార్థులకు సూచించారు. శనివారం కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విశాఖపట్నం స్నేహరా యువ కేంద్రం వారు తల్లి పేరుతో మొక్క నాటాలి పేరిట కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.భరత్‌కుమార్ నాయక్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ పీవోలు నాగబాబు, విజయలక్ష్మి, అనితకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజు, బోటనీ అధ్యాపకుడు లచ్చన్న మొక్కలు నాటితే కలుషితం లేని వాతావరణం అందించినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'దేముడు సేవలు చిరస్మరణీయం'



దివంగత మాజీ ఎమ్మెల్యే దేముడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

కొయ్యూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన నేతగా చింతపల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత గొడ్డేటి దేముడు గిరిజనుల గుండెల్లో నిలిచారని వక్తలు పేర్కొన్నారు. దేముడు 9వ వర్ధంతిని శనివారం వెలగలపాలెంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలగలపాలెం ఘాట్‌లోని కాంస్య విగ్రహానికి, శరభన్నపాలెంలో ఉన్న దేముడు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యర్గ సభ్యుడు బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ దేముడు చింతపల్లి, పాడేరు ఎమ్మెల్యేగా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం దేముడు భార్య చెల్లయ్యమ్మ చేతుల మీదుగా పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. సీపీఐ నాయకుడు ఇర వాడ దేముడు, నాయకులు మేకా సత్యనారాయణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అరకు, పాడేరు పాల్గొన్నారు.

చింతపల్లి: దివంగత మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు సేవలు చిరస్మరణీయమని సీపీఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు.మండల కేంద్రంలో ఆయన వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

## పశుగణనను విజయవంతం చేయండి

డుంబ్రిగుడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన గ్రామాల్లో పశుగణను విజయవంతం చేయాలని పశు వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పశుగణనతో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్లు సుబ్బారావు, సంజీవ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ ఐక్యరాజ్య సమితి అవతరణ ఉత్సవాలు

పాడేరురూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల్లో శనివారం రాజనీతి శాఖ ఆధ్వర్యంలో 80వ ఐక్యరాజ్య సమితి అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరంగా ప్రిన్సిపాల్ వనుము చిట్టబ్బాయి ఐక్యరాజ్య సమితి ఆశయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ టీఎస్ రసూల్, అధ్యాపకులు వి. రమేష్‌బాబు, సుమిత్ర, మత్స్యరాజు, గోవిందరాజు, అచ్యుత్, కోటేశ్వరరావు, సౌజన్య, శంకరరావు, గౌరీశంకరరావు, అప్పలనాయుడు, కొత్తంనాయుడు పాల్గొన్నారు.

## 'అక్షయ పాత్ర ద్వారా భోజనాలు యోచన విరమించుకోవాలి'

పాడేరురూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ బిడ్డలకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా ఆహారం పంపిణీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ కోరారు గిరిజన వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన గురుకులాల్లో ఆహారం కలుషితం అవుతుందని కారణం చూపి ప్రైవేటు సంస్థలకు బాధ్యతను అప్పగించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకొని యదావిధిగా నిర్వహించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.ధర్మన్న పడాల్, కె.నర్సయ్య చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఆర్‌వీనగర్-పాలగెడ్డ రహదారిని నిర్మించాలి



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

సీలేరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శిథిలావస్థకు చేరుకున్న ఆర్‌వీ నగర్-పాలగెడ్డ రహదారిని నిర్మించాలని ప్రజాప్రతినిధులు, గిరిజనులు డిమాండ్ చేశారు. శనివారం బచ్చులూరు గ్రామ సమీపంలో ప్రజాప్రతినిధులు, గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈరహదారికి రూ.84కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. అయితే నేటికీ నిర్మాణాలకు నోచుకోలేదన్నారు. ప్రస్తుతం ఈరహదారిపై పెద్దపెద్ద గోతులు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీలేరు సర్పంచ్ పాంగి దుర్గో, సర్పంచ్ సంధ్యారాణి, ఉప సర్పంచ్ కారే శ్రీనివాస్‌రావు, నక్కా జ్ఞానేశ్వరరావు, గుర్రప్ప పాల్గొన్నారు.

## కార్యాలయాలను శుభ్రం చేయండి

మాకవరపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్యాలయాలు, పరిసరాలను ప్రతీ శనివారం పరిశుభ్రం చేయాలని మండల ప్రత్యేకాధికారి మనోరమ సూచించారు. మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య పనుల్లో ఆమె పాల్గొని చెత్తను ఊడ్చారు. అలాగే పంచాయతీ కార్యాలయం చుట్టూ కాలువల్లో మురుగును పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, పంచాయతీ ఈవో బాలదొర పాల్గొన్నారు.

## ఘనంగా కొండనాయుడు జన్మదిన వేడుకులు


కొండనాయుడుకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రాజు

రావికమతం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రావికమతంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హాజరై కొండనాయుడుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కొండనాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలే తమ బలమని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని కొండనాయుడు తెలిపారు.

## రీ సర్వే గ్రామసభలో 40 దరఖాస్తులు

గొలుగొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగందొరపాలెంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో 40 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వోలు పడాల్, అప్పారావు, మండల సర్వేయర్ పాల్గొన్నారు.





చోడవరం: రేవళ్లలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజు... మాడుగులలో సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

# పేదల పార్టీ తెలుగుదేశం: ఎమ్మెల్యే రాజు

**చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం**

చోడవరం, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): పేదవాడి కష్టాలు తీర్చే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఏర్పాటైందని, అందుకే పేదల పార్టీగా నిలుస్తున్నదని చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. చోడవరంలోని రేవళ్లలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి చంద్రబాబు అహర్నిశలు తపిస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తగా చేరిన వారికి రూ.5 లక్షల బీమాతో పాటు ఇతర సౌకర్యాలు కూడా అమలవుతాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మల్లు నాయుడు, పెదబాబు, బి.నాగగంగాధర్, డీవీ.అప్పారావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్.కోటేశ్వరరావు, ఈర్లె శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని జేపీ అగ్రహారంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు. పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుములూరు చంద్రమౌళి, నాయకులు రొంగలి రమణ, పోతురాజునాయుడు, ఎస్.రామకృష్ణ, లగుడు సత్తిబాబు, సబ్బవరపు పెద్దినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట మండలంలోని మంగళాపురంలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరే తర రాజకీయ పార్టీ చేయని రీతిలో కార్యకర్తల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన చరిత్ర తమదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరీదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు, నాయకులు దొండా నరేష్, దొంకిన అప్పలనాయుడు, సాయం శేషు, పత్తి రామారావు, దొండా శ్రీను, ఎం.తాతయ్య పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే బండారు

మాడుగుల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు వద్దాది రంజిత్‌వర్మ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి కార్యకర్తల సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి ఉండూరు దేముడు, మాజీ ఎంపీపీ పి.అప్పలరాజు, లెక్కల కాశిబాబు, సూర్యనారాయణరాజు, పల్లెల రామచంద్రమూర్తి, డిల్లీ నానాజీ, పుప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: టీడీపీ సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 32 గ్రామ పంచాయతీలలో నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ.కుమార్, పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిట్, యూనిట్ ఇన్‌చార్జులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరాపల్లి: మండల కంద్రంలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కుమారుడు రాజు ప్రారంభించారు. పార్టీ బలోపతానికి కార్యకర్తలు కంకణం కట్టుకోవాలన్నారు. మాజీ ఎంపీపీ కె.భాస్కరరావు, పార్టీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, పి.పాత్రునాయుడు పాల్గొన్నారు.

# అనకాపల్లిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా: ఎంపీ రమేశ్


పి.భీమవరం సభలో మాట్లాడుతున్న ఎంపీ సీఎం.రమేష్

బుచ్చెయ్యపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధే చేయడమే తన లక్ష్యమని ఎంపీ సీఎం.రమేశ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈర్లె శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో శనివారం పి.భీమవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెలలో అనకాపల్లి జిల్లాకు పీఎం మోదీ వస్తున్నట్టు వెల్లడించారు. నక్కపల్లిలో కొత్తగా మంజూరైన ఇండస్ట్రియల్ కారిడర్‌కు ప్రధాని శంకుస్థాపన చేస్తారన్నారు. మోదీ కార్యక్రమానికి కూటమి శ్రేణులు భారీగా తరలిరావాలని కోరారు. అదే విధంగా జిల్లాకు మరిన్ని భారీ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. మాడుగుల ప్రాంతంలో సెజ్ మంజూరు కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. అనేక రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి అండగా ఉంటామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్.రాజు, బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి పీవీఎస్ఎన్.రాజు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు దేవర అప్పారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాదోపవాదాలతో దద్దరిల్లిన మండల సమావేశం

**పథకాల సమాచారం ఇవ్వరా..?: ఎంపీపీ జయమ్మ**

**గతంలో సమాచారం ఇచ్చారా..? టీడీపీ సభ్యులు**


ఎంపీపీతో వాగ్వావాదం చేస్తున్న ప్రజాప్రతినిధులు

చీడికాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం వాదోపవాదాలతో దద్దరిల్లింది. ఎంపీపీ కురచా జయమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన ఈ సమావేశంలో పశుసంవర్ధక, గృహ నిర్మాణ శాఖల అధికారులు మాట్లాడుతుండగా, ప్రజాప్రతినిధులకు పథకాల సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీపీ నిలదీశారు. వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వవద్దని ప్రభుత్వం నుంచి ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా? అని అధికారులను ఆమె ప్రశ్నించారు. దీనికి టీడీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు బీశ్ల కోటేశ్వరరావు, దారపు పెద్దినాయుడు, పైల ముత్యాలనాయుడు, కొల్లి సూరినాయుడు, గొర్లి గణేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పథకాల మంజూరు, కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ పాటించారా? అని ఎదురు ప్రశ్నించారు. మండల సమావేశాల్లో ఎన్నిమార్లు ఈ విషయం లేవనెత్తినా ఎందుకు స్పందించలేదని ఎంపీపీని నిలదీశారు. దీంతో ఎంపీపీ, వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదంతో సమావేశం దద్దరిల్లింది. ఎంపీడీవో హేమసుంద్రరావు కలుగజేసుకొని భవిష్యత్తులో అలా జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించడంతో సభ్యులు శాంతించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కనకమ్మ మాట్లాడుతుండగా ఎంపీటీసీ సభ్యుడు పైల ముత్యాలనాయుడు అడ్డు తగిలారు. 'జైతవరంలో సీసీ రోడ్లు కాంట్రాక్టర్‌తో వేయిస్తారా? లేక మీరే వేస్తారా?' అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో రోడ్లు వేయిస్తామని ఏఈ హామీ ఇచ్చారు. కాగా, సమావేశానికి దిగువ స్థాయి సిబ్బంది రావడంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్చే సమావేశానికైనా సంబంధిత అధికారులు రావాలని, లేకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ వైవీఎస్.ప్రసాద్, మండల పరిషత్ పర్యవేక్షకుడు ఎల్.కామేశ్వరరావు, వైస్ఎ ఎంపీపీలు కిముడు చిన్నమ్మ, దర్మిశెట్టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి

## సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి

» మండల సమావేశంలో ఎమ్మెల్యే బండారు

మాడుగుల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా కింతలి పీహెచ్‌సీలో వైద్యులు ఉండడం లేకపోవడంతో కుక్క, పాము కాటుకు కూడా 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాడుగుల ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తున్నదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఒకరి భూమి మరొకరికి ఏ విధంగా ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించారని ప్రశ్నించారు. దీనికి తహసీల్దార్ రమాదేవి స్పందిస్తూ ఈ సమస్యలను గ్రామసభలు పెట్టినప్పుడు తెలపాలని కోరారు. అలాగే పంచాయతీల్లో సిబ్బంది లేక, ఉన్న గ్రీన్ అంబాసీడర్‌లకు జీతాలు ఇవ్వలేక నానా అవస్థలు పడుతున్నామని, దీంతో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు అవస్థలు తప్పడం లేదని సభ్యులు సేనాపతి గంగాధర్, సన్యాసిరావు ఎమ్మెల్యేకు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీన్ అంబాసీడర్‌ల జీతాలను 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి ఏ విధంగా ఇచ్చారని, వారికి ప్రభుత్వం నుంచి రూ.250 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరవుతున్నాయని చెప్పారు. ఈ విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆస్పత్రిలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. సాగరం మీదుగా మాడుగులకు బస్సులు వచ్చి వయా ఘాటీరోడ్డు మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ రామధర్మజ కోరగా, చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీపీ రాజారాం సర్వసభ్య సమావేశాన్ని కొనసాగించి సమస్యలు పరిష్కార దిశగా అధికారులు, నాయకులతో కలసి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీను, ఎంపీడీవో కె.అప్పారావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నాతవరంలో స్వచ్ఛత హీ సేవా

నాతవరం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం చురుకుగా జరిగింది. కొత్తవీధిలో సర్పంచ్ రాణీ, పంచాయతీ కార్యదర్శి శేషు ఈ పనులు చేపట్టారు. విద్యా శాఖ కార్యాలయంతో అన్ని కార్యాలయాల్లో ఎంఈవో-2 కె.వరహాలబాబు ప్రారంభించారు.

## ఐటీఐ విద్యార్థులకు జడ్పీటీసీ సభ్యురాలి అభినందనలు



విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న దృశ్యం

నర్సీపట్నం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీభూషణ్ ఐటీఐ విద్యార్థులను జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ అభినందించారు. పెదబొడ్డేపల్లిలోని శ్రీభూషణ్ ఐటీఐ కళాశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫిట్టర్‌లో ద్వితీయ సంవత్సరం స్టేట్ టాపర్‌గా నలిచిన పెదిరెడ్ల దుర్గా వెంకటతనోజ్ (597/600), మొదటి సంవత్సరంలో స్టేట్ టాపర్లుగా నిలిచిన కర్రి రాముడు (597/600), అనిమిరెడ్డి మోహనరావు (596/600)లను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంగారునాయుడు, నాయకుడు సుకల అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ టీకాలు

మాడుగుల రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సాగరం గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ పాడేరు డీడీ నరసింహులు పరిశీలించారు. ఈ నెలాఖరు వరకు గ్రామాల్లో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ టీకాలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బుకింగ్ రశీదు లేకుండా ఇసుక లోడింగ్

» రూరల్ సీఐకు మాజీ ఎమ్మెల్యే గణేశ్ ఫిర్యాదు


రూరల్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

నర్సీపట్నం రూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గబ్బాడ ఇసుక డిపోలో శుక్రవారం రాత్రి బుకింగ్ రశీదు లేకుండా లారీలలో ఇసుక లోడింగ్ చేశారని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ రూరల్ సీఐ రేవతమ్మకు ఫిర్యాదు చేశారు. శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రూరల్ పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని, పార్టీ నాయకులకు అందిన సమాచారంతో శనివారం సాయంత్రం 7.30 గంటలకు ఇసుక డిపోకు వెళ్లారని చెప్పారు. ఇసుక లోడింగ్ టైమ్ గడువు సాయంత్రం 6 గంటలతో అయిపోతుందని, ఆ తర్వాత కొంత మంది వ్యక్తులు లారీలలో లోడింగ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లారీ డ్రైవర్లను బుకింగ్ రసీదు అడిగితే చూపించలేదని, దీనిపై సమగ్ర విచారణ చేసి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ బుల్లిదొర, గురందొరపాలెం సర్పంచ్ చినబాబు, నాయకులు ఏకా శివ, వరుణ్ పాల్గొన్నారు.

## లారీని బయటకు పంపేశాం: తహసీల్దార్

నర్సీపట్నం: ఆన్‌లైన్ బుకింగ్ చెక్ చేయకుండా లారీలు డిపోలోకి రావడంతో బయటకు పంపేశామని తహసీల్దార్ రామారావు తెలిపారు. శనివారం డిపోను ఆయన పరిశీలించారు. ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నదని అవాస్తవమన్నారు. గబ్బాడ ఇసుక డిపోలో శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఇసుక లోడింగ్ అవుతున్న సమయంలో డిపోలో కొన్ని వాహనాలు ఉన్నాయన్నారు. 6.02 గంటలకు ఓ లారీ వచ్చిందని, ఎక్స్‌కవేటర్‌తో రెండు బక్కెట్లు లోడింగ్ చేశారని, 6.07 గంటలకు వీడియో చూసి పంపించేశామని చెప్పారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోగా వరహాలుబాబు

బుచ్చెయ్యపేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోగా వరహాలుబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డ్వామా కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న అతన్ని ఉన్నతాధికారులు ఇక్కడ నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీవో మరళీకృష్ణను మాడుగుల మండలానికి బదిలీ చేశారు. ఏపీవో వరహాలుబాబుకు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వెలుగు ఏపీఎంగా రాజబాబు

వెలుగు ఏపీఎంగా టి.రాజబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. పాయకరావుపేట నుంచి ఆయన బుచ్చెయ్యపేటకు బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన బాలరాజు మునగపాక వెలుగు కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# నోరూరించే బేంబూ చికెన్





## అరకు పర్యాటకులకు అదనపు ఆకర్షణ

- పర్యాటక ప్రాంతాల్లో జోరుగా వ్యాపారం
- తయారీ విధానం ప్రత్యేకం

**అరకు అందాలు తిలకించేందుకు వెళుతున్నారా...అయితే కచ్చితంగా మీరు అక్కడి ప్రత్యేక వంటకం 'బేంబూ చికెన్' రుచి చూడాల్సిందే. ఇప్పుడు అరకులోయను సందర్శించే పర్యాటకులు లొట్టలు వేసుకుని మరీ తింటున్న ఆహార పదార్థం అదే. ఇంతకీ దాని ప్రత్యేకత ఏమిటంటారా...మనం మామూలుగా వండుకునే కోడి మాంసాన్ని వెదురు బొంగుల్లో ప్రత్యేక పద్ధతుల్లో ఉడికించి మనకు వడ్డిస్తారు. ఓస్...ఇంతేనా అని తేలిగ్గా తీసుకోవద్దు. చూడడానికి సులువుగానే కనిపించినా తయారుచేసే పద్ధతిలో అనుసరించే ప్రత్యేక విధానమే ఈ వంటకానికి ప్రత్యేక రుచి తీసుకువస్తుంది.**

అరకులోయ, బొర్రాగుహలు, గాలికొండ వ్యూపాయింట్, బీసుపురం, సుంకరమెట్ట కాఫీ తోటలు, తాడి



బేంబూలో దట్టించిన చికెన్‌ను కాలుస్తున్న దృశ్యం

గుడ, కటిక, చాపరాయి జలపాతాలు వంటి సందర్శనీయ ప్రాంతాల్లో బేంబూ చికెన్ తయారు చేసేవారు వందలాది మంది ఉన్నారు. పర్యాటక ప్రాంతాల్లో బేంబూ చికెన్ తయారుచేస్తూ వీరంతా జీవనోపాధి పొందుతున్నారు. కిలో బేంబూ చికెన్ రూ.600కు విక్రయిస్తుంటారు.

### తయారీ ఇలా..

అడుగు ఎత్తు ఉన్న వెదురు బొంగులను తీసుకుని వాటిని శుభ్రం చేస్తారు. నాటు/బ్రాయిలర్ కోడి మాంసం ముక్కలను శుభ్రం చేసి మసాలా దట్టించి అర్ధగంట సేపు నానబెడతారు. ఆ తరువాత ముందుగా సిద్ధం చేసుకున్న వెదురు బొంగుల్లో కోడి మాంసాన్ని దట్టించి అడ్డాకులతో గట్టిగా బిరడాను ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత ఆ వెదురు బొంగులను కట్టెలపై 15 నుంచి 20 నిమిషాల పాటు కాలుస్తారు. బిరడా మూతగా పెట్టిన భాగం నుంచి నీరు రావడం ఆగిపోయేంత వరకు కాలుస్తారు. అనంతరం కాసేపు చల్లార్చిన తరువాత అరిటాకు లేదా విస్తరాకు లేదా పళ్లెంలో వడ్డిస్తారు. చికెన్‌లో నీరు కలపకపోవడం, నూనె వినియోగించకపోవడం,



చికెన్‌ను వడ్డిస్తున్న దృశ్యం (ఫైల్)

వెదురుబొంగులోకి మసాలా కలిపిన చికెన్‌ను దట్టిస్తున్న దృశ్యం (ఫైల్)

పచ్చి వెదురుబొంగులో కాల్చడం వల్ల దీనికి ప్రత్యేక రుచి వస్తుంది. బేంబూ చికెన్‌లో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని అంటారు. పచ్చి వెదురు బొంగులలో నీరుంటుంది కావున ఉడికించడానికి వేరుగా నీరు వాడాల్సిన అవసరం ఉండదు.

### జోరుగా వ్యాపారం

ఒకప్పుడు తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి ప్రాంతానికే పరిమితమైన బేంబూ చికెన్ ఇప్పుడు అరకులోయ ప్రాంతంలో ఫేమస్ వంటకంగా మారిపోయింది. ప్రస్తుతం దీనికి ఉన్నంత గిరాకీ ఏ వంటకానికీ లేదు. అనంతగిరి/అరకు వచ్చిన పర్యాటకులు తప్పనిసరిగా ఈ వంటకాన్ని రుచి చూడడం పరిపాటిగా మారింది. ప్రతీ పర్యాటక ప్రాంతంలో 60 నుంచి వంద మంది వరకు ఈ వ్యాపారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. పర్యాటక సీజన్‌లో ముగ్గురు చొప్పున ఒక జట్టుగా ఏర్పడి రోజుకు రూ.20 వేల వరకు వ్యాపారం చేస్తారు.

- అరకులోయ/ఆంధ్రజ్యోతి

## టీడీపీ సభ్యత్వ నమోదు పక్కాగా చేయాలి

- శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



సెల్‌ఫోన్‌లో టీడీపీ సభ్యత్వ గుర్తింపు కార్డు చూపిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు

నర్సీపట్నం, అక్టోబరు 26 : గ్రామాలలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం పక్కాగా చేయాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గం స్థాయి పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్లకు రూ.100 చెల్లిస్తే సభ్యులకు బీమా సౌకర్యం ఉంటుందని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు బీమా వస్తుందన్నారు.సభ్యత్వం ఉన్న కుటుంబాలలో తల్లిదండ్రులు మరణిస్తే పిల్లలకు విద్య, వైద్య సదుపాయం పార్టీ కల్పిస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం లూటీ అయిందని విమర్శించారు. తాండవ గేట్లు మరమ్మతులకు మాజీ ఎమ్మెల్యే రూ.7లక్షలు తేలేకపోయాడని, కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో తాండవ రిజర్వాయర్ అభివృద్ధి పనులకు రూ.2.1 కోట్లు మంజూరు చేయించినట్టు తెలిపారు. నర్సీపట్నం నియోజవర్గం అభివృద్ధికి రూ.40 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న పనులు నాణ్యత స్థానిక నాయకులు చూసుకోవాలన్నారు. ప్రతీ మండలంలో 10 గ్రామ పంచాయతీలకు శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కొత్త ఆలయాలు, అసంపూర్తిగా ఉండిపోయిన ఆలయాలు నిర్మించుకోవడానికి దేవదాయ శాఖ నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, మండల ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిన ఘనత వైసీపీదే'

అనకాపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని, అస్తవ్యస్తంగా వున్న విద్యారంగాన్ని మంత్రి నారా లోకేశ్ గాడిలో పెడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ అనేక సంస్కరణలు తెస్తున్నారని, ఇందులో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిలో సీఎం రమేశ్ పాత్ర కీలకం

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

విశాఖపట్నం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం, విజయనరం, విశాఖపట్నం జిల్లాలను ప్రపంచంతో కనెక్ట్ చేయడానికి ఎయిర్‌లైన్స్‌పరంగా తాను, రైల్వేపరంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ కృషిచేయనున్నట్టు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా సీఎం రమేశ్ దంపతులను శనివారం గ్రాండ్ బే హోటల్‌లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సీఎం రమేశ్‌కి స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవి రావడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ ప్రాంత నాయకులంతా టీమ్‌గా పనిచేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఈ వేదిక దానికి పునాదిగా మారుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో సీఎం రమేశ్ పాత్ర కీలకంగా మారనుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గంటా మాట్లాడుతూ, రమేశ్‌ను గౌరవించడం మనల్ని మనం అభినందించుకోవడమన్నారు. రమేశ్ నుంచి ఉత్తరాంధ్ర ప్రజలు ఎక్కువ ఆశిస్తున్నారని, ఆ మేరకు పని చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవాలన్నారు. ఇంకా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే కూన రవికుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ కుమార్, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు, రాజ్యసభ మాజీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, అన్నమయ్య యూనివర్సిటీ మాజీ వీసీ ముత్యాలనాయుడు తదితరులు ప్రసంగించారు. తనపై ఇంత ప్రేమాభిమానాలు చూపించి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, ఈ ప్రాంత అభివృద్ధికి శక్తి మేరకు కృషి చేస్తానని సీఎం రమేశ్ హామీ ఇచ్చారు.

**చికెన్ ధరలు**

| బ్యాగ్ | రూ.లలో |
|---|---|
| రైతు ధర | 100.00 |
| లైవ్ ధర | 120.00 |
| విత్ స్కిన్ | 210.00 |
| స్కిన్ లెస్ | 220.00 |

**కోడి గుడ్లు (నెక్)**

| వంద గుడ్లు | రూ.లలో |
|---|---|
| విశాఖపట్నం | 540 |
| విజయనగరం | 544 |
| శ్రీకాకుళం | 544 |



## ఆకట్టుకున్న ఓపెన్ హౌస్

- పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్ కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసులు విధి నిర్వహణలో వారి ఆయుధాలు, ఇతర పరికరాలు గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని ఎస్పీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను ఆయన పరిశీలించడంతో పాటు వాటిని ఏ విధంగా, ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వివరించారు. అలాగే కమ్యూనికేషన్ వినియోగం, బాంబు డిస్పోజల్ పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని విద్యార్థులకు సూచించారు. వారోత్సవాల్లో భాగంగా సమాజ భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడంతో పాటు



ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆయుధాల పనితీరును వివరిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా

రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్‌బీ డీఎస్పీ బి.అప్పారావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యారావు, రామకృష్ణారావు, మన్మథరావు, సంజీవరావు, టీవీ విజయ్‌కుమార్, అశోక్‌కుమార్, స్వామినాయుడు, ఎస్‌ఐలు, సిబ్బంది, పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు

- హాజరైన బత్తుల, పీలా, బుద్ద

అనకాపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం పండుగ వాతావరణంలో జరిగింది. స్థానిక నెహ్రూచౌక్‌లో అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావులు పాల్గొన్న కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నాగజగదీశ్వరరావు, తాతయ్యబాబు, గోవింద సత్యనారాయణలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. రూ.100లతో సభ్యత్వ నమోదు చేసుకుంటే రూ.ఐదు లక్షల ప్రమాద బీమా, పార్టీ శ్రేణుల కుటుంబసభ్యులకు విద్య, వైద్యానికి ఆర్థిక సహాయం వంటివి ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కల్పించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. తొలి సభ్యత్వాన్ని పీలా తీసుకోగా, జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, సబ్బవరపు గణేష్, పచ్చికూర రాము, గొంతిన శ్రీనివాసరావు, రాపేటి రామ్‌కుమార్, కొణతాల రత్నకుమారి, ఎస్. పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## కోనాం నుంచి నీరు విడుదల

చీడికాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోనాం జలాశయం నుంచి 200క్యూసెక్కుల సాగునీరు విడుదల చేశామని నీటి పారుదల శాఖ ఏఈఈ సీహెచ్.జయరాంపడాల్ శనివారం తెలిపారు. జలాశయం గరిష్ఠ స్థాయి నీటి మట్టం 101.25 మీటర్లు కాగా, ప్రస్తుతం 98.30 మీటర్లకు చేరుకుందన్నారు. ఇన్‌ఫ్లో 20 క్యూసెక్కులు కాగా, ఎగువ,దిగువ కాలువలు, మెయిన్‌గేట్లు ద్వారా 200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని తెలిపారు. గురువారం సాయంత్రం వరకూ 150 క్యూసెక్కులు సాగునీరు విడుదల చేస్తుండగా, రైతుల కోరిక మేరకు శుక్రవారం నుంచి 200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని ఏఈ జయరాం పడాల్ తెలిపారు.



విడుదల చేస్తున్న సాగునీరు

## కొలిక్కిరాని బార్క్ నిర్వాసితుల సమస్య

అచ్యుతాపురం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బార్క్ నిర్వాసితుల సమస్య ఎటూ తేలలేదు. ముందుగా సర్వే చేయడానికి సహకరించాలని, తరువాత ధర నిర్ణయిస్తామని రైతులను తహసీల్దార్ జీవీ జనార్దన్ కోరగా, ముందుగా భూమి ధర నిర్ణయించాలని, ఆ తరువాతే సర్వే చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయం కలెక్టర్‌కు తెలియజేస్తానని తహసీల్దార్ వెళ్లిపోయారు. బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) నిర్వాసితులతో శనివారం దొప్పెర్ల దుర్గ ఆలయంలో తహసీల్దార్ జీవీ జనార్దన్, డీటీ శ్యామ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పట్టా భూములు పక్కా జిరాయితీగా మార్చు చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ చేసింది. అందువల్ల తమ పట్టా భూములకు కూడా జిరాయితీతో సమానంగా పరిహారం ఇవ్వాలని, ముందుగా ధర నిర్ణయించిన తరువాతే సర్వే చేయాలని రైతులు పట్టుబట్టారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని చెప్పి తహసీల్దార్, డీటీ వెనుతిరిగారు. ఈ సమావేశంలో పల్లి శేషగిరిరావు, కొల్లి వరహాలరావు, కొల్లి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయి పుడితే ఆమడదూరం!

... 5వ పేజీ తరువాయి

పుడుతుందని చెప్పారంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఇటువంటి వేధింపులు భరించలేక బాధితులు డీవీ సెల్‌తోపాటు పెద్దల దృష్టికి తీసుకువెళుతున్నారు.

### విడాకులు ఇచ్చేయాలని..

అమ్మాయి పుట్టిందని భార్యను పూర్తిగా విడిచిపెట్టేందుకు కొంతమంది సిద్ధపడుతున్నారు. ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం కూడా ఉంటోంది. తల్లిదండ్రులు, తోడబుట్టినవాళ్ల మాటలు విని ఎంతోమంది భర్తలు విడాకులు నిర్ణయాన్ని తీసుకుంటున్నారు. ప్రసవానికని పుట్టింటి వద్ద దించి వస్తున్న వాళ్లు..ఆ తరువాత ఆడపిల్ల పుడితే అటు వైపు చూడడం లేదు. అమ్మాయి పుట్టింది కాబట్టి తనకు విడాకులు ఇచ్చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. స్థానికంగా పెద్దల సమక్షంలో పంచాయితీలు పెడుతున్నారని, వారు చెప్పినా వినిపించుకోకపోవడంతో తమ వరకు ఫిర్యాదులు వస్తున్నట్టు డీవీ సెల్ అధికారులు చెబుతున్నారు.

### వైకల్యంతో పుట్టినా ఇబ్బందే..

పిల్లలు వైకల్యంతో పుట్టినా కొందరు తల్లిపై నెపాన్ని నెట్టేస్తున్నారు. డౌన్ సిండ్రోమ్, మానసిక సమస్యలు, చేతులు, కాళ్లలో వైకల్యంతో పిల్లలు పుట్టినా వదిలేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాదిలో ఇటువంటి కేసులు ఐదు వరకు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. పుట్టిన పిల్లల అవకరాలకు భార్యను బాధ్యులను చేసి విడాకులు ఇచ్చేందుకు సిద్ధపడడం అత్యంత దారుణమైన విషయమని డీవీ సెల్ అధికారులు పేర్కొంటున్నారు. ఆయా కేసులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి ఇరుపక్షాలకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, అయితే పరిష్కారం పెద్దగా లభించడం లేదని వాపోతున్నారు. తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా పురుషులు విడాకులు అన్న మాటను పట్టుకుని ఉంటున్నారని, కొందరు మెత్తబడినా కుటుంబ సభ్యులు అందకు అంగీకరించడం లేదని చెబుతున్నారు. దీనివల్ల కోర్టుల వరకు కేసులు వెళుతున్నట్టు చెబుతున్నారు. కొన్ని ఇప్పటికీ కౌన్సెలింగ్ దశలో ఉన్నాయంటున్నారు.

### కారణం తండ్రే..

ఆడ పిల్ల, మగ పిల్లాడు ఎవరు పుట్టినా దానికి పురుషుడి క్రోమోజోములే కారణం. కానీ, ఈ విషయం తెలియక చాలామంది తల్లిని బాధ్యులుగా చూసి వేధింపులకు గురిచేస్తుంటారు. మహిళలో ఎక్స్‌ఎక్స్ క్రోమోజోమ్స్ ఉంటాయి. పురుషుల్లో ఎక్స్, వై క్రోమోజోమ్స్ ఉంటాయి. మహిళలో ఉండే ఎక్స్ క్రోమోజోమ్‌తో పురుషుడిలో ఉండే ఎక్స్ క్రోమోజోమ్ కలిస్తే ఆడ పిల్ల, వై క్రోమోజోమ్ కలిస్తే మగబిడ్డ పుడతారు. కానీ, ఈ విషయం తెలియక ఎంతోమంది పురుషులు ఆడ పిల్ల పుట్టడానికి తల్లిని బాధ్యురాలిని చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### లింగ వివక్ష నేరం

**- డాక్టర్ టి.పద్మావతి,** విశ్రాంత గైనకాలజిస్టు, కేజీహెచ్

లింగ వివక్ష చూపించడం నేరం. ఇటువంటి వివక్ష చూపించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ఆడ పిల్ల పుట్టడానికి తల్లి కారణం కాదు. పురుషుడి క్రోమోజోమ్స్ వల్లే ఆడ పిల్లగానీ, మగపిల్లాడు గానీ పుడతాడు. దీనికి తల్లిని బాధ్యురాలిని చేయడం తప్పు. పిల్లలు పుట్టక ఎంతోమంది తల్లిదండ్రులు మథనపడుతున్నారు. ఈ మధ్యకాలంలో సంతాన లేమి సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆడ, మగ అంటూ లింగ వివక్ష చూపించడం సమంజసం కాదు. అబ్బాయిలకు ఎందులోనూ తీసిపోని విధంగా అమ్మాయిలు రాణిస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అబ్బాయిలు కంటే అమ్మాయిలే అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు. ఈ విషయంలో అపోహలు వీడి ఎవరు పుట్టినా అపురూపంగా చూసుకోవాలి. ఎందరికో ఉన్న సమస్య మీకు లేనందుకు ఆనందంగా ఉండాలి.

## క్రైం... crime news

## తాచేరు కాలువలో మృతదేహం లభ్యం

- ఎం. కోడూరు గ్రామానికి చెందిన వృద్ధురాలిగా గుర్తింపు

మాడుగుల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మాడుగుల- సాగరం వెళ్లే దారిలో గల తాచేరు కాలువలో వృద్ధురాలు మృతదేహం శనివారం లభ్యమైంది. ఉదయం రైతులు తమ కళ్లాలకు వెళుతుండగా పంపు హౌస్ వద్ద గల తాచేరు కాలువ నీటిలో మృతదేహం తేలుతూ కనిపించింది. ఈ విషయాన్ని గ్రామంలో వారికి సమాచారం ఇచ్చారు. ఎం.కోడూరుకు చెందిన వృద్ధురాల కోసం కుటుంబ సభ్యులు వెతుకుతుండగా ఈ సమాచారం వారికి తెలియడంతో వారు పంపు హౌస్ వద్దకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, ముమ్మిన వరహాలమ్మ (70)గా గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గ్రామానికి తీసుకొని వెళ్లి అంత్యక్రియలు జరిపారు. దీనిపై పోలీసులకు సమాచారం అందలేదు.

### ఇందిరా మార్కెట్లో వ్యక్తిపై దాడి

నర్సీపట్నం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మార్కెట్లో శుక్రవారం రాత్రి కర్రలు, కత్తితో దాడి చేయడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాంతీయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పట్టణ సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా నివాసం ఉంటున్న కదిరి అప్పారావు చేపల మార్కెట్లో ఉండగా ఎస్. నాగరాజు, మరికొందరు కర్రలు, కత్తితో దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో అప్పారావు గాయపడి ప్రాంతీయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. పాత గొడవల నేపథ్యంలోనే అప్పారావు మీద దాడి జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మందకొడిగా అపార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

... 5వ పేజీ తరువాయి

పూర్తయ్యాయి. అపార్ కార్డు కోసం విద్యార్థుల నుంచి వివరాలు తీసుకునేటప్పుడు వారి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి. అపార్ గుర్తింపు కార్డు ప్రయోజనంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆమోదం తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలి. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చైల్డ్ ఐడీ ఉండేది. తరువాత పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ అని పెట్టారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా విద్యార్థికి అపార్ గుర్తింపు కార్డు అందుబాటులోకి తెస్తున్నారు.

### ఆధార్‌లో తప్పులతో ఆలస్యం

ఆధార్ కార్డులో పుట్టిన తేదీ, పేర్లు స్పెల్లింగ్‌లో తప్పులు ఉండడంతో రిజిస్ట్రేషన్‌కి ఆటంకం ఏర్పడుతోంది. పాఠశాలలో రికార్డుల వివరాలకు, ఆధార్‌లోని సమాచారానికి తేడాలు ఉంటున్నాయి. విద్యార్థి, వారి తల్లిదండ్రులు వివరాలు సవరణలు చేయాల్సి వస్తే ప్రధానోపాధ్యాయులు గుర్తించి మండల విద్యాశాఖ కార్యాలయానికి పంపించాలని ఎంఈవోలు కోరుతున్నారు. ఎంఈవో నుంచి డిప్యూటీ డీఈవో, డీఈవో, ఆర్‌జేడీకి పంపితే అక్కడ నుంచి ప్రొసీడింగ్ ఆర్డర్స్ వస్తాయి. ఈ తరువాత స్కూల్ స్థాయిలో హెచ్‌ఎం, కాలేజీలలో ప్రిన్సిపాల్ సవరణలు చేయడానికి వీలు అవుతుంది. ఆధార్‌లో పుట్టిన తేదీ, నెల, సంవత్సరం లేకపోతే ఆధార్ సెంటర్‌కి వెళ్లి మార్పించుకోవాల్సి ఉంటుంది.

### అపార్ వల్ల ప్రయోజనాలు

అపార్ గుర్తింపు కార్డులో విద్యార్థికి సంబంధించి సమస్త సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. డీజీ లాకర్‌తో అనుసంధానం అయి ఉండడం వల్ల ధ్రువీకరణ పత్రాలను విద్యార్థి సురక్షితంగా భద్రత పరుచుకోవచ్చు. పాఠశాల మారినా ఎటువంటి ఇబ్బంది ఉండదు. విద్యార్థులు పొందుతున్న ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు, ఉద్యోగాల భర్తీ సమయంలో అపార్ కార్డులోని వివరాల ఆధారంగా సమాచారం తీసుకుంటారు.

## యథేచ్ఛగా ఉల్లంఘనలు

... 5వ పేజీ తరువాయి

వ్యర్థాలతో వాతావరణ కాలుష్యం ఏర్పడి పరిసరాల్లో పాల్మన్‌పేట, రాజానగరం, వెంకటనగరం, గజపతినగరం, పెంటకోట గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు వ్యాపారులైతే రైతుల నుంచి ఒకటి, రెండు ఎకరాలు రొయ్యల చెరువుల కోసం లీజుకు తీసుకొని సమీపంలోని ప్రభుత్వ భూముల్లో కూడా చెరువులు తవ్వించి వినియోగిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వ భూముల్లో రొయ్యల చెరువులు ఎక్కువగా ఎస్.రాయవరం మండలం చినవుప్పలం, పెదవుప్పలం గ్రామాల్లో ఉన్నాయి.

### చోద్యం చూస్తున్న అధికారులు

రొయ్యలు, చేపల చెరువుల సాగు చేపట్టాలంటే ముందుగా స్థానిక సచివాలయం, మత్స్యశాఖ, వ్యవసాయ, వాతావరణ శాఖలతో పాటు చెరువుల తవ్వకాలకు భూ కేటాయింపు కోసం మండల తహసీల్దార్లకు దరఖాస్తులు చేసుకొని అనుమతులు పొందాల్సి వుంటుంది. ఆయా అనుమతులను జిల్లా కమిటీకి అందజేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన తరువాత కమిటీ నివేదిక ఆధారంగా ఉన్నతస్థాయి అధికారులు అనుమతులు జారీ చేసిన తరువాతే చేపలు, రొయ్యల చెరువులను ఏర్పాటు చేయాల్సి వుంది. కానీ వ్యాపారులు ఆ నిబంధనలేవీ పట్టించుకోవడం లేదు. అనధికార రొయ్యల చెరువులు, చేపల చెరువులు ఎక్కడికక్కడ వెలుస్తున్నా, సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎన్ని ఫిర్యాదుల చేసినా పట్టించుకోవడం లేదు



అనధికార చెరువుల నిర్వాహకులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. మొక్కుబడిగా తనిఖీలు చేసి ఎటువంటి చర్యలు చేపట్టకుండా వదిలేస్తున్నారు. రొయ్యలు, చేపల చెరువుల వల్ల దుష్ప్రభావాలు ఎక్కువగా ఉన్నాయి. చెరువుల నుంచి వదులుతున్న వ్యర్థాలతో సమీపంలోని పంట పొలాలు నాశనమవుతున్నాయి. దుర్గంధం వెదజల్లి పరసరాల్లోని ప్రజలు వ్యాధులతో బాధపడుతున్నారు. దీనిపై మరోసారి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

- డి.వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు